నవతెలంగాణ

స్వాతంత్ర్య దినోత్సవం

ప్రత్యేక సంచిక

మహబూబ్‌నగర్ | మంగళవారం | 15 ఆగస్టు, 2023



మెగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిక

- బీఆర్ఎస్ అవినీతి నచ్చకనే కాంగ్రెస్‌లోకి..
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తూడి మేఘారెడ్డి

పెద్దమందడి : గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ అవినీతి అక్రమాలను అరాచకాలను భరించలేకపోతున్నామని, నాయకులు ఒంటెద్దు పోకడ పోతూ గ్రామంలోని ఇతర నాయకులను కార్యకర్తలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అదేమని ప్రశ్నిస్తే ఎదురు దాడికి దిగుతున్నారని పెద్దమందడి మండలంలోని మణిగిళ్ల, పెద్దమందడి గ్రామాల యువకులు వాపోయారు. వనపర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ అవినీతి అక్రమ పాలనకు ఎదురుగా నిలిచి ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న వనపర్తి నియోజకవర్గ నేత తూడి మేఘారెడ్డి సమక్షంలో తామందరం కాంగ్రెస్ పార్టీలో కొనసాగాలన్న భావనతో మెగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని మునిగిళ్ల గ్రామానికి చెందిన యువకులు పేర్కొన్నారు. వనపర్తిలోని నందిహిల్స్ మెగారెడ్డి క్యాంప్ కార్యాలయంలో మండలంలోని మణిగిళ్లలో వివిధ పార్టీలకు చెందిన 52 మంది యువకులు, మండల కేంద్రానికి చెందిన 12 మందిని మెగారెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మేఘారెడ్డి మాట్లాడుతూ "మన నియోజకవర్గం మన పాలన" అన్న నినాదానికి కట్టుబడి ఉండి కాంగ్రెస్ పార్టీ గెలుపునకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, గణపురం మాజీ జెడ్పీటిసి రమేష్ గౌడ్, పెద్దమందడి మాజీ సింగల్ విండో అధ్యక్షుడు సత్యరెడ్డి, మనగిళ్ల తిరుపతిరెడ్డి, పార్టీలో చేరిన వారిలో బాలకష్ణ, చందు, నవీన్, అశోక్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.




77 స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
ప్రతి ఉదయాన్నే ప్రతి హృదయాన ఉషోదయాన్ని నింపుతూ అనుదినం... జనస్వరంతో పత్రికారంగంలో నూతన ఒరవడితో ముందుకు సాగుతున్న నవతెలంగాణ దినపత్రిక 8వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, పాఠకులకు, పాత్రికేయులకు, ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు....
నవతెలంగాణ
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి
ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు కల్వకుర్తి నియోజకవర్గం


77 స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
ప్రతి ఉదయాన్నే ప్రతి హృదయాన ఉషోదయాన్ని నింపుతూ అనుదినం... జనస్వరంతో పత్రికారంగంలో నూతన ఒరవడితో ముందుకు సాగుతున్న నవతెలంగాణ దినపత్రిక 8వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, పాఠకులకు, పాత్రికేయులకు, ప్రజలకు, మిత్రులకు, అధికారులకు,అనధికారులకు,ప్రజా ప్రతినిధులకు శ్రేయోభిలాషులకు
హృదయ పూర్వక శుభాకాంక్షలు....
నవతెలంగాణ
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
బి.అన్విత
బి.హర్షిత్


77 స్వాతంత్ర్య దినోత్సవం శుభాకాంక్షలు
ప్రతి ఉదయాన్నే ప్రతి హృదయాన ఉషోదయాన్ని నింపుతూ అనుదినం... జనస్వరంతో పత్రికారంగంలో నూతన ఒరవడితో ముందుకు సాగుతున్న నవతెలంగాణ దినపత్రిక 8వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, పాఠకులకు, పాత్రికేయులకు, ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు....
నవతెలంగాణ
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
జూపల్లి కృష్ణారావు
బింగి మద్దిలేటి
సర్పంచ్ సోమశిల గ్రామం
సోమశిల గ్రా॥ కొల్లాపూర్ మం॥నాగర్‌కర్నూల్ జిల్లా

యోచన

నిశ్శబ్ధంతో పడే మంచుబిందువులు ..సుగంధపరిమళాలను వెదజల్లే పుష్పాలు..వికసించడానికి దోహదపడినట్లే భారతీయసంస్కృతి, ప్రపంచదేశాలను ప్రభావితం చేస్తూ వచ్చింది.ఈ భూమండలంలో పుణ్యభూమి అని ప్రశంసించబడే ప్రదేశం ఏదైనా ఉందంటే అది కేవలం భారత దేశం మాత్రమే.అలాంటి భారతావనికి స్వాతంత్ర్యం సిద్ధించి 76 వసంతాలు నిండిపోయాయి. స్వతంత్రభారతం ఈ 76 సంవత్సరాలలో ఎన్నో రంగాలలో ఎంతో ప్రగతిని సాధించింది.ఇది నిర్వివాదాంశం. బాహ్యస్వాతంత్ర్యం మిరు మిట్లు గొలుపుతున్నా వేర్పాటువాదాలు, పరమత ద్వేషాలు, పరస్పర కలహాలతో సతమతమవుతూనే ఉంది నేటి భారతం.స్త్రీలపై దాడులు హత్యలు,ఆత్మహత్యలు పెరిగి పోయాయి.స్వాతంత్ర్య సమరం చేసి బాహ్యశత్రువులైన ఆంగ్లేయుల్ని తరిమికొట్టాం కానీ, అరిషడ్వర్గాలను జయించలేదు. ఈ అంతరింగిక శత్రువుల్ని ఎదుర్కొని 'ఆత్మ స్వాతంత్ర్యం 'సాధించడంలో ఘోరంగా విఫలమైనందువల్లనే, దేశప్రజలను ధర్మమార్గంలో పాలించి, శాంతిసౌఖ్యాలను అందించవలసిన దేశరక్షకులు దేశభక్షకులుగా తయారవుతున్నారు.ఈ సకల అశుభ లక్షణాలు స్వతంత్రదేశంకు నిర్వచనాలా?

మన ముఖం మనకు కనబడనట్లే మన ప్రవర్తనలో ముడతలూ మనకు కనిపించవు.ముఖానికి మెరుగులు దిద్దుకోవాలంటే అద్దం ఎలాగో మనలో మంచి మార్పు రావాలంటే ఆత్మవిమర్శ అలాగే.పూర్వాకాలంలో రాజులు, చక్రవర్తులు తమ పాలనను, ప్రవర్తనను సమీక్షించుకొనేందుకు మారువేషాల్లో వెళ్లి సామాన్య ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని తమ పాలనను విశ్లేషించుకుంటూ, తమలోపాలను సరిదిద్దుకొనేవారు.ప్రస్తుత పాలకుల నిర్లక్ష్యధోరణి వల్ల ప్రజాస్వామ్యం అడుగంటుతోంది,వారిని మరుగుజ్జు వక్షాల్లా మార్చేస్తోంది.ఈ విధంగా నేటి పాలకుల ప్రవర్తనవల్ల ఒక విధమైన నిరాశావాదంతోదేశం నిండిపోయింది." భ్రష్టులతో నిండిన ఈ దేశాన్ని తీర్చిదిద్దలేం" అనే నిరాశావాదం భారతీయులలో చోటుచేసుకుంది. నేను ఒంటరిగానైనా సరే దేశాన్ని కాపాడగలను, నా స్పర్శతో ఎడారులు నందనోద్యానవనాలవుతాయి, భీకరమైన పిడుగుధ్వని శ్రావ్యగానమౌతుందనీ, మహామృత్యువు మధురముక్తిగా మారుతుందన్న ఆశావాదంతో ప్రతిపౌరుడు ముందుకు సాగాలి.నా దేశం అమరధామమని చాటాలి. ఇదే విధంగా పాలకులు త్యాగంలోనే శాశ్వతానందముందని, సర్వజనుల హితంలోనే నిజమైన సౌఖ్యముందని గుర్తెరగాలి.అప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం.

వేమూరి శ్రీనివాస్

పెంచికలపాడు గ్రామంలో .. ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక



గట్టు : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు.. ఎమ్మార్పీఎస్ గట్టు మండల ఇన్‌చార్జి బల్గెర ఏసన్న మాదిగ ఆధ్వర్యంలో పెంచికలపాడు గ్రామంలో నూతన ఏమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి బల్గెర ఏసన్న మాదిగ మాట్లాడుతూ ఎస్సీవర్గీకరణ ఉద్యమంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ సాధించుటకై ముందుకు రావాలని అన్నారు. అదేవిధంగా ఈ వారంలో మందకృష్ణ మాదిగ గద్వాల జిల్లా కేంద్రంకు రాబోతున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ హాజరై మాదిగల సన్నాహక సభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పెంచికల పాడు గ్రామ నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడిగా బండారిరాజు, ఉపాధ్యక్షుడిగా కొంపల నర్సింహులు, అధికార ప్రతినిధిగా తాయప్ప, ప్రధాన కార్యదర్శి గా తిమ్మప్ప, బంగారు నర్సింహులు, మల్లేష్,గోకరన్న,చిన్న వెంకటన్న, ముద్దన్న, కొంపల నర్సింహులు, తాయప్ప, నాగన్న తదితరులు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ గ్రామ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ తాయప్ప, గోకరప్ప, చిన్న వెంకటన్న,బండారి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

గట్టు తహసీల్దార్‌గా వహీదా కత్తుమ్



గట్టు : గట్టు మండల నూతన తహసీల్దార్‌గా వహీదా కత్తుమ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు గట్టు మండలానికి మొట్టమొదటిగా మహిళ తహసీల్దార్‌గా తొలిసారి నియమించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు, ప్రజలకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.

అజరామరం ' మన స్వాతంత్ర్యం '

భారతదేశం సామ్రాజ్యవాదుల చెర నుండి బయటపడి స్వతంత్ర్య దేశంగా అవతరించి 76 సంవత్సరాలైంది. స్వాతంత్ర్య సాధన కోసం నేలకొరిగిన అసంఖ్యాకుల త్యాగనిరతికి పునరంకితమయ్యే ఉద్విగ్న సమయమిది. గాంధీ, నెహ్రూ, పటేల్ అకుంఠిత పోరాట పటిమకు ముందు రాణి లక్ష్మీబాయి, మంగల్ పాండే, భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్ అస్ఫకుల్లా ఖాన్, రామ్ ప్రసాద్ బిస్మిల్, ఉద్దం సింగ్ వంటి ఎందరో త్యాగధనుల ఫలితమే మనం అనుభవిస్తున్న ఈ స్వాతంత్ర్యం. దేశానికి స్వతంత్రాన్ని సిద్ధించి పెట్టిన అమరవీరులకు భారత జాతి సర్వదా రుణపడి ఉంటుంది. మన స్వాతంత్ర్య సంగ్రామం అజరామరమైనది, శతుశేషం లేనిది. చాలా దేశాలు స్వాతంత్ర్యాన్ని పొంది ఉండవచ్చు, అట్టి స్వాతంత్రం కోసం ఆ దేశ సైనికులు వీరోచితంగా పోరాటం చేసి ఉండవచ్చు, కానీ మన స్వాతంత్ర్య సంగ్రామంలో అసంఖ్యాకమైన ప్రజానీకమే అన్ని రకాల సైన్యం. అహింసా, శాంతి, సత్యాగ్రహాలే ఆయుధాలుగా పోరాడి సాధించిన ప్రత్యేకత ఇది. దేశానికి స్వాతంత్ర్యంతో పాటు, దాదాపు 12లక్షల మంది చనిపోయి, కోటిన్నర మంది నిరాశ్రయులైన, దేశ విభజన గాయాన్ని మిగిల్చిన ఆంగ్లేయుల దుర్నీతిని ఈ జాతి ఎన్నడు మర్చిపోదు. సంకుచిత వాదనతో మతరాజ్యంగా పాకిస్థాన్ ఏర్పడినప్పటికీ, ఏడు మతాలు వందలకొలది కులాలతో 22 అధికారిక భాషలు 122 బహుళ ప్రాచుర్యం గల భాషలు, 1600 ఇతర మాట్లాడగలిగిన భాషలతో విరాజిల్లుతున్న భారతదేశం సర్వమతాలకు నిలయమై లౌకిక రాజ్యంగా భిన్నత్వంలో ఏకత్వంగా విరాజిల్లుతున్నది.

200ఏండ్ల ఆంగ్లేయుల పాలన కన్నా ముందే వందల సంవత్సరాలుగా భారతదేశం విభిన్న కులాలకు, భాషలకు, ఆచారాలకు ఆలవాలమై ఉన్నది. మతమనే ప్రస్తావన అత్యాధునికమైనది. ప్రపంచంలోని అనేక దేశాల మాదిరిగానే భారతదేశంపై కూడా ఎందరో సామ్రాజ్యవాదులు దండెత్తడం, కొంతకాలం పాలన సాగించడం ఆ తర్వాత అది మరొకరి సొంతం కావడం జరిగింది. ఆక్రమించుకున్న ప్రతి ఒక్కరూ తమ మతాన్ని, అభిమతాన్ని, ఆచారాలను అమాయక ప్రజలపై బలవంతంగా రుద్ది బలిపశువులను చేశారు. దేశమంతా వివిధ సంస్థానాలుగా ఉండి, సంస్థానాధీశులు బ్రిటిష్‌కు దాసోహంగా ఉన్న పరిస్థితుల్లో విదేశీ పాలనను వ్యతిరేకించాలంటూ రాజుకుంటున్న ప్రతి పౌరుడి కాంక్షనూ మహాత్మా గాంధీ పెల్లుభికేలా చేసి పోరు మార్గం చూపారు. ఆయన ఆధ్వర్యంలో – కుల, మత, ప్రాంత, ధనిక, బీద అనే తారతమ్యాలు లేకుండా స్వతంత్ర సంగ్రామంలో ఆనాటి ప్రజలంతా పాల్గొన్నారు. నాటి స్వాతంత్ర్య సంగ్రామం కేవలం రాజకీయ మార్పు మాత్రమే కోరుకోలేదు. ప్రజా జీవన విధానాలలో మార్పు కోరుకున్నది, బానిసత్వం నుండి విముక్తి కోరుకున్నది, గౌరవప్రదమైన జీవితానికి నిర్దేశిత ఉపాధి లభ్యతను కోరుకున్నది, పాలకుల జవాబుదారీతనాన్ని ప్రోద్భలాన్ని కోరుకున్నది.

నిజం నిప్పులాంటిది : ఆ నిప్పు కూడా అప్పుడప్పుడు కదల్చకుంటే నివురు గప్పి కనుమరుగయ్యే ప్రమాదం ఉన్నది. చరిత్రకు సాక్ష్యాలుగా వాస్తవాలు లిఖించబడిన పుస్తకాలను కల్పిత వార్తల వాట్సాప్ ఫార్వర్డింగ్లు రీప్లేస్ చేశాయి. ఇందులో భాగంగానే స్వాతంత్ర్య సంగ్రామ హీరోలను కనుమరుగు చేసేలా ఒక దుష్ప్రయత్నం జరుగుతోంది. దండెత్తి రాజ్యాలను స్వాధీన పర్చుకున్న నియంతల వలే ప్రజాస్వామ్య యుగంలోనూ సర్వ జనుల సమ్మిళితమైన దేశ చారిత్రక ఐక్యతకు భంగం కలిగేలా అస్తిత్వ విభజన బీజాలను వెదజల్లుతున్నారు. ప్రాంతాలూ, మతాలూ, భాషలకు అతీతంగా సాగిన స్వాతంత్ర్య సంగ్రామాన్ని కొందరు మితవాదులకు ఆపాదించ'జూస్తున్నారు. ఇలాంటి ప్రయత్నాల వల్ల దేశ సమైక్యత, మత సామరస్యం ప్రమాదంలో పడ్డాయి. సత్యాగ్రహం, సహాయ నిరాకణోద్యమం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో అభేద్యమైన పాత్ర పోషించి స్వాతంత్ర్య సాధనలో కీలకంగా నిలిచిన కార్మికవర్గానికి వారసులుగా, విచ్ఛిన్నకర శక్తుల పట్ల జాగరుకులై ఉండటం మన కర్తవ్యం.

స్వేచ్ఛ భారత్ ఏమి సాధించింది

ఈ ముప్పావు శతక కాలంలో చాలానే సాధించాం. రవాణా వ్యవస్థల నుండి భారీ ప్రాజెక్టుల నిర్మాణం, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన విద్యాలయాలు, వైద్య పరిశోధనలకు భారతదేశం నెలవై ఉన్నది. స్వాతంత్రం పొందిన సందర్భంలో కేవలం 14శాతానికి పరిమితమైన అక్షరాస్యత నేడు 70శాతానికి చేరింది, రూ.2 లక్షల 70 వేలుగా నమోదైన దేశ స్థూల జాతీయోత్పత్తి నేడు 2.7 ట్రిలియన్



డాలర్లకు చేరింది(210 లక్షల కోట్ల రూపాయలు). అంతరిక్ష పరిశోధనల్లో దాదాపు స్వయం సమృద్ధి సాధించుకున్నాం. త్రివిధ దళాలతో సహ పరిపాలనా సంబధిత అధికారెలుప్పుడూ ప్రభుత్వ గీత దాటలేదు. ఇది అభినందనీయం. ఆంగ్లేయుల ఆధీనంలో ఉంటే ఇవన్నీ సాధించగలిగే వాళ్ళమో కాదో చెప్పలేం. కానీ కేంబ్రిడ్జి యూనివర్సిటీ చరిత్రకారుల ప్రకారం 1700 సంవత్సరం వరకు ప్రపంచ స్థూల జాతీయ ఉత్పత్తిలో భారత్ 22.6శాతం కలిగి ఉన్నది. ఆనాటికి ఐరోపా మొత్తం 23.3శాతాన్ని మాత్రమే కలిగి ఉంది. ఆంగ్లేయులు భారత్‌ను విడిచి వెళ్లిన తర్వాత, 1952లో ప్రపంచ జీడీపీలో భారత్ 3.8శాతానికి పరిమితమైంది. ఇప్పుడది 3.09శాతం మాత్రమే. ఇవన్నీ ప్రపంచ బ్యాంకు నివేదికలోని వాస్తవాలు. స్వాతంత్ర్యం సిద్ధించే నాటికి 80శాతం జనాభా వ్యవసాయ రంగంపై ఆధారపడి స్థూల జాతీయోత్పత్తిలో 50శాతం వాటాను కలిగి ఉంది. ఇప్పుడు 60శాతం జనాభా వ్యవసాయ రంగంపై ఆధారపడి స్థూల జాతి ఉత్పత్తిలో కేవలం 17శాతానికే మాత్రమే పరిమితమైంది. 76 సంవత్సరాల స్వపరిపాలనను ఇది వెక్కిరించడం లేదా? ప్రత్యామ్నాయానికి బదులు గత్యంతరం లేని ఉపాధిగా వ్యవసాయం మారింది. సామ్యవాద పోకడలులేని ఏ రాజ్యమూ స్వేచ్ఛాయుత ప్రదేశం కాదు. సామ్రాజ్యవాద కాంక్ష వదిలిపెట్టని, పూర్తి పెట్టుబడిదారీ దేశమైన అమెరికా పౌరులకు అక్కడ ఉన్నంత స్వేచ్ఛా సమానత్వాలు, సమాన అవకాశాలు సమాన గౌరవాలు ప్రస్తుతం భారతదేశంతో సహ అనేక దేశాల్లో లేవు.

నామమాత్రం అవుతున్న ప్రజాస్వామ్యం

ప్రజాస్వామ్యానికి ఎన్నికలు ఊపిరి పోస్తే పార్లమెంటు దానిని నిరాఘ్హాటంగా కొనసాగించడానికి ప్రయత్నిస్తుంది. ఎన్నికలలో ఓటమిని అంగీకరిస్తూ అధికార మార్పిడికి అందరూ సహకరిస్తుండటం ఇప్పటికైతే మనం సాధించిన ఘనతే. రిసార్టు రాజకీయాల నేపథ్యం దీనిపై అనుమానాలు రేకెత్తిస్తున్నది. ప్రజాస్వామ్యం అంటే ఎన్నికల నిర్వహణకు మాత్రమే పరిమితమైపోయింది. ఎన్నికల అనంతరం ప్రభుత్వ ఏర్పాట్లలో ప్రజాస్వామ్య విధానాలు పాటించబడటం లేదు. మెజారిటీ ప్రజల ఓట్లు పొందిన రాజకీయ సమీకరణాలు గద్దెనెక్కి పరిపాలన చేస్తాయన్న నమ్మకం లేదు. ఎవరైనా ఎప్పుడైనా డబ్బులకు అమ్ముడు పోయి మెజారిటీ ప్రభుత్వాలు మైనారిటీగా, మైనారిటీ ప్రభుత్వాలు మెజారిటీగా మారుతున్న అసహజ పరిస్థితులు నేడు నెలకొన్నాయి. యదేచ్ఛగా పార్టీ ఫిరాయింపులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్స హిస్తున్నాయి. పార్లమెంటు అసెంబ్లీల ఎన్నికలన్నీ కూడా ప్రజా సమస్యలపై కాకుండా కుల మత ప్రాంతీయ విద్వేషాల ఆధారంగా జరుగుతున్నవి. సమాజ అసమానతలకు కారణం కులమేనని, దాని ప్రక్షాళనకు నడుము కట్టిన అంబేద్కర్ ఆశయం కొంతైనా సాధించగలమని భావించిన వాళ్ళకి 76 సంవత్సరాల తర్వాత అదే చేదునిజం బయటపడుతోంది. కులమే ప్రధానమై రాజకీయాలను శాసించే స్థాయికి చేరింది.

ప్రజాస్వామ్యానికి నాలుగు స్తంభాలుగా వ్యవహరించాల్సిన శాసన నిర్మాణం, కార్యనిర్వహణ, న్యాయ వ్యవస్థ,మీడియా అన్యాక్రాంతమైపోతున్నవి. శాసన నిర్మాణాలలో సలహాలకు, మార్పు చేర్పులకు తావు లేకుండా ఏకపక్షంగా సాగుతున్నది. రైతు చట్టాలు, విద్యుత్ సవరణల బిల్లు, కార్మిక చట్టాల సవరణ, ఢిల్లీ బిల్లు వంటివన్నీ కొన్ని ఉదాహరణలు. కార్యనిర్వహణ న్యాయవ్యవస్థలు కనీసం శాసనాలను తూచా తప్పకుండా పాటించడం వదిలిపెట్టి ఆ సమయంలోని పాలకులకు ఏజెంట్లుగా వ్యవహరించే స్థితికి పడిపోయాయి. రాజ్యాంగ నిర్దేశాల కన్నా రాజుల ఆజ్ఞలకే ప్రాధాన్యమిస్తున్నాయి. నాలుగవ స్తంభమైన మీడియా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చి ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నించేలా ప్రజలను మేల్కొల్పి వలసిన బాధ్యతను వదిలి ప్రభుత్వానికి వందిమాగదుల్లా వంత పాడుతూ వ్యవహరిస్తున్నది. మీడియాలోని మెజారిటీ భాగం ఇలా వ్యవహరించడం వలన కాస్తో కూస్తో ప్రశ్నించిన వారందరినీ నిర్ధాక్షిణ్యంగా జైలు పాలు చేస్తున్న సంఘటనలు ఉన్నవి. మణిపూర్ ఘటనలు బయటకు రాకుండా ప్రభుత్వాలు తొక్కిపెట్టేందుకు ప్రయత్నించినా సోషల్ మీడియా ప్రభావంతో బయటకు వచ్చింది. అయినా ఆ ఘటన గురించి మాట్లాడేందుకుప్రధాని మోడీ మాట్లాడకపోవడం బాధాకరం. ప్రధాని మోడీ మాట్లాడలేదు అని చెప్పేందుకు కూడా మెజారిటీ మీడియా సాహసం చేయలేదు. గత తొమ్మిదేండ్లకాలంలో చేయని నేరాలకు జైలు పాలై నా పత్రికా ప్రతినిధులు 22 మంది. ప్రభుత్వ తీరును, వైఫల్యాలనూ ప్రజలకు వివరించగలరన్న మేధావి వర్గాన్ని జైల్లో నిర్బంధించి కనీసం వాదించుకునే అవకాశం లేకుండా చేస్తున్న ఫాసిస్టు ధోరణి నేడున్నది.

సర్వమత సమ భావన ప్రమాదంలో ఉన్నది

భారతదేశం సర్వమతాలకు, సంస్కృతులకు ఆచారాలకు నిలయమైనప్పటికీ 76 సంవత్సరాలుగా ఐక్యంగా ఉండగలగడం గొప్ప విషయమే కాదు విజయం కూడా. అదే సమయంలో స్వేచ్ఛాయుత రాజ్యాలుగా అవతరించిన పాకిస్థాన్ వంటి అనేక దేశాల్లో ఇంత ఐక్యత కొనసాగటం లేదు. ఇంతటి సహనాన్ని, మెజారిటీ అభిప్రాయానికి గౌరవాన్ని ప్రదర్శిస్తున్న ప్రజలూ పార్టీలూ అభినందనీయులే. కానీ ఈ ఐక్యత శత వసంతాల స్వతంత్ర భారత్ వరకు కొనసాగగలదా? సబ్కా సాథ్ సబ్కా విశ్వాస్ను గౌరవించకుండా ఇది అసాధ్యం. ఎందుకంటే ఇప్పుడు లౌకికత్వం గురించి మాట్లాడటం అంటే మెజారిటీ మతాన్ని అవమానించినట్లేనని భావించబడుతున్నది. మైనార్టీలైన ఇస్లాం, క్రైస్తవ మతాలు పరదేశీయమైనవిగా భావింపబడుతున్నవి. కేవలం భావనకే పరిమితం కాకుండా అట్టి మైనారిటీల పైన విపరీతమైన దాడులు కొనసాగుతున్నవి. హిందూ మతానికి ఈ రెండు మతాలతో వైరమున్నట్లుగా భావితరాల మెదళ్ళలో విషబీజాలు వేస్తున్నారు. ఇతర మతాల ప్రస్తావన హిందూమత మనుగడకు ప్రమాదమని తప్పుడు సంకేతాలు ప్రచారంలో పెట్టబడుతున్నవి. ఇట్లాంటి పోకడలను రాజ్యమే నేరుగా ప్రోత్సహిస్తున్నది. మతపరమైన ఏకీకరణ కోసం దేవుడి గుళ్ళ పేర భక్తి భావనను అడ్డం పెట్టుకొని ప్రజల భావోద్వేగాలను రెచ్చగొడుతూ సమాజంలో ఒక జాతి పై మరొక జాతికి వైరం విపరీతమయ్యేలా నేటి పాలకులు వ్యవహరిస్తున్నారు. ఈ పరిణామాలన్నీ, నివారించకుంటే, భవిష్యత్తులో తీవ్ర రూపం దాల్చి మారణహోమానికి దారి తీయవని చెప్పలేం. అభ్యుదయవాదం అంటే అసాధ్యమైనదిగా భావవాదము, భక్తివాదము అంటే ఫలితాలు ఇచ్చేదిగా ప్రజాజీవనంలో చూపించ బడుతున్నది. దీనిని తిప్పి కొట్టే వారి సంఖ్య రోజురోజుకు తగ్గిపోతుంది. దేశ విభజనకు మత సంకుచితత్వం కారణం, మరి నేడు ఆ సంకుచితత్వం పెరిగిందా తగ్గిందా? విశాల భారత్ కోరుకునే వారు ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన సమయమిది.భారత పౌరులందరూ ఓటు హక్కు వినియోగించుకోవడంలో తప్ప మరెందులోనూ సమానమైన వారు కారన్నది ఎంత నిజమో స్త్రీల వెనుకబాటుతనం స్వాతంత్రం సిద్ధించిన నాటి స్థాయిలోనే ఉన్నదనేది కూడా అంతే నిజం. మహిళల హక్కులను హరించడంలో మతాలన్నీ ఏకీభవిస్తున్నవి. ఆచారాలు సంప్రదాయాలు ఆధిపత్యం అనే గొలుసులతో బంధించి ధిక్కరించిన వారి భవిష్యత్తును అంతమొందించడంలో అందరూ పోటీ పడుతున్న ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి. వెనుక బడిన జాతులలో ఒకరిద్దరికి రాజ్యాంగ పదవులు ఇచ్చి, కొన్ని కమిషన్లు ఏర్పాటు చేసి అదే దళిత గిరిజనాభివృద్ధి అని ప్రకటిస్తే నిజమైన రిపబ్లిక్ ఎలా అవుతుంది. దేశ జనాభాలో ప్రతి ఏడుగురిలో ఒక ముస్లిం ఉన్నాడు. మూడు వందలకు పైగా పార్లమెంటు సభ్యులను లను కలిగి ఉన్న బీజేపీలో ఒక్క ముస్లిం ఎం.పి కూడా లేకపోవడం వారు సబ్కా సాథ్ లేరనడానికి సాక్ష్యం. ప్రపంచానికి కోవిడ్ టీకా ఇవ్వగలిగిన దేశంలో మెరుగైన వైద్యం, వంద శాతం అక్షరాస్యత, ప్రత్యామ్నాయ ఉపాధి కోసం ప్రయత్నాలతో ఆర్థిక అసమానతల తొలగింపే నేటి అత్యంత ఆవశ్యకంగా కనిపిస్తున్నా, మత సామరస్యం, స్వేచ్ఛాయుత వాతావరణం అత్యంత ప్రాధాన్యత ఈ 76 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉన్నది.

రైతులపై నాన్‌బేయిలబుల్ కేసు నమోదు చేయడం అప్రజస్వామికం

- బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు

గట్టు : చిన్నోనిపల్లి రిజర్వాయర్ రద్దు కోసం పోరాటం చేస్తున్న రైతులపై నాన్ బేయిలబుల్ కేసు నమోదు చేయడం అప్రజ స్వామికం అని బీఎస్పీ గద్వాల నియోజకవర్గ అధ్యక్షులు బండారి రాజు అన్నారు . అనంతరం ఆయన మాట్లాడుతూ.. చిన్నో నిపల్లి రిజర్వాయర్ రద్దు ఆందోళనకు దిగిన భూ నిర్వాసితుల రైతులపై పోలీసులు అక్రమంగా కేసులు నమోదు చేయడం దుర్మార్గం అని, రిజర్వాయర్ కోసం పొలాలు, ఇండ్లు కోల్పోయి కష్టాల్లో ఉన్నప్పటికీ, అధికారులు ప్రజా ప్రతినిధుల కోరిక మేరకు రిజర్వాయర్ పనులు సజావుగా సాగేందుకు సహకరిస్తున్న రైతులపై కేసులు నమోదు చేయడం దుర్మార్గం, పున ర్వాసం పూర్తయి వరకు పనులు నిలిపివేయాలని కోరిన రైతులపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టడం దారుణం,రైతుల ప్రభుత్వం అని చెప్పుకొని వారు, అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయ కపోతే బీఎస్పీ పార్టీ రైతుల తరపున ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరి ంచారు. ఈ కార్యక్రమం లో జిల్లా సెక్రటరీ మాచర్ల ప్రకాష్, నియోజకవర్గం సెక్రటరీ చింతరేవుల ముని, నియోజకవర్గం సెక్రటరీ సవరన్న, పట్టణ అధ్య క్షులు వాల్మీకి రవి, బిఎస్పి నాయకులు సునంద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్‌కు దీటుగా..

ప్రభుత్వ పాఠశాలలు : సర్పంచ్

ఊట్కూర్: ప్రైవేట్ పాఠశాలకు ఏమాత్రం తీసుకొని విధంగా ప్రభుత్వ పాఠశాలలు కొనసాగుతున్నాయని నిడుగుర్తి సర్పంచ్ యశో దమ్మ అన్నారు. సోమవారం మండల ంలోని నిడుగుర్తి గ్రామంలోని ఎంపీయూపీఎస్ పాఠ శాల విద్యార్థులకు టై బెల్టుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా రెండు జతల ఏక రూప దుస్తులు అందించడం జరిగిందన్నారు. అలాగే టై, బెల్టు, ఐడీకార్డ్ కూ డా అందించడంతో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయన్నారు. విద్యార్థులు వివిధ కులాలు, మతాలు, భాష అంటూ వైద్యలు ఉన్నప్పటికీ సమంతా ఒకటే అనే భావన వారిలో పెంపొదించాలని ఉద్దేశంతో ఇవి అందించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి పాఠశాల చైర్మన్లు నర్సింలు ఖాన్ ఉపాధ్యాయుల బృందం పద్మ సునీత వెంకటప్ప సలాం శ్రీనివాస్ ఆంజనేయులుతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

వెయ్యేండ్ల భవిష్యత్‌కు బాటలు

- సీఎం కేసీఆర్ కల సాకారం
- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

వనపర్తి : వెయ్యేండ్ల భవిష్యత్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుట్ల చంద్రశేఖర్ రావు బాటలు వేశారని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యావరణ అనుమతులు సాధించిన సంధర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏదుల రిజర్వాయర్‌లో రైతన్నల సంబురాల సభను ఏర్పాటు ఏర్పాటు చేశారు. ఈ సభకు భారీ ఎత్తున రైతులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అంతకుముందు వనపర్తి నుండి ఏదుల రిజర్వాయర్ వరకు 300 బైకులతో యువకుల భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏదుల రిజర్వాయర్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి నిరంజన్ రెడ్డిల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సంద ర్భంగా సభనుద్దేశించి మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ వెయ్యేండ్ల భవిష్యత్ కోసం సీఎం కేసీఆర్ కలగన్నారని మంత్రి చెప్పారు. ఆయన గులాబీ జెండా ఎగరేస్తే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. రాష్ట్రం తెచ్చిన కేసీఅర్ కు ప్రజలు అధికారం ఇచ్చారన్నారు. నేడు దేశంలో ఏ రాష్ట్రం కూడా తెలంగాణ అభివృద్ధితో పోటీ పడలేదన్నారు. ఒకనాడు నీళ్లకు గతిలేని స్థితి .. పశువులకు గడ్డి లేని పరిస్థితి ఉండేదన్నారు. నేడు తెలంగాణలో పండే పంటలు కొనలేమని కేంద్రం చేతులెత్తేసే పరిస్థితికి వచ్చిందని చెప్పారు. ప్రతి ఒక్కరికి సంక్షేమం, ప్రతి కుటుంబానికి పథకం ప్రాజెక్టు పనులు తుది దశకు తీసుకువచ్చామన్నారు. సభ అనంతరం పెద్దమందడి, ఖిల్లాఘనపూర్ మండలాల నుండి 250 మంది బీఆర్ఎస్‌లో చేరారు.




77 స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
వీపనగండ్ల మండల ప్రజలకు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు,
77వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
8వ నవతెలంగాణ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ బీరం హర్షవర్ధన్ రెడ్డి గారు
ఎమ్మెల్యే కొల్లాపూర్
నవతెలంగాణ
గుండ పల్లి భాస్కర్ రెడ్డి
ఎంపీటీసీ వీపనగండ్ల గ్రా॥ & మండలం
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు


77వ స్వాతంత్ర్య దినోత్సవ మరియు 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి ఉదయాన్నే ప్రతి హృదయాన ఉషోదయాన్ని నింపుతూ అనుదినం... జనస్వరంతో పత్రికారంగంలో నూతన ఒరవడితో
ముందుకు సాగుతున్న నవతెలంగాణ దినపత్రిక 8వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి,
పాఠకులకు, పాత్రికేయులకు, ప్రజలకు, మిత్రులకు, అధికారులకు, అనధికారులకు, ప్రజా ప్రతినిధులకు శ్రేయోభిలాషులకు
హృదయ పూర్వక శుభాకాంక్షలు....
నవతెలంగాణ
2015-2023
ANNIVERSARY CELEBRATIONS
Y.Halaraju
M.A.(Tel.),MA (Soc.),B.ED.
Correspondent
GNR ADITYA SCHOOL
MLA Camp Office Road, Achampet-509375
Ph : 9676635618 / 8341899401/9848912605


77వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
ప్రతి ఉదయాన్నే ప్రతి హృదయాన ఉషోదయాన్ని నింపుతూ అనుదినం... జనస్వరంతో పత్రికారంగంలో నూతన ఒరవడితో
ముందుకు సాగుతున్న నవతెలంగాణ దినపత్రిక 8వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి,
పాఠకులకు, పాత్రికేయులకు, ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు...
8 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
గౌ॥ శ్రీ బీరం హర్షవర్ధన్ రెడ్డి
కొల్లాపూర్ ఎమ్మెల్యే
నవతెలంగాణ
2015-2023
ANNIVERSARY CELEBRATIONS
బండి లక్ష్మీదేవమ్మ రాముడు


77వ స్వాతంత్ర్య దినోత్సవ
నవతెలంగాణ
శుభాకాంక్షలు
నార్లపూర్ గ్రామస్తులకు, ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, రైతులకు, ప్రజా ప్రతినిధులకు కార్యకర్తలకు, అధికారులకు,
రైతులకు మరియు అనధికారులకు 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నవతెలంగాణ
2015-2023
ANNIVERSARY CELEBRATIONS
8వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
శ్రీ బీరం హర్షవర్ధన్ రెడ్డి
ఎమ్మెల్యే, కొల్లాపూర్
మనేమోని చిట్టెమ్మ వెంకటయ్య
సర్పంచ్ నార్లపూర్ గ్రామం.


77 స్వాతంత్ర్య దినోత్సవం శుభాకాంక్షలు
ప్రతి ఉదయాన్నే ప్రతి హృదయాన ఉషోదయాన్ని నింపుతూ అనుదినం... జనస్వరంతో పత్రికారంగంలో నూతన ఒరవడితో ముందుకు
సాగుతున్న నవతెలంగాణ దినపత్రిక 8వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, పాఠకులకు, పాత్రికేయులకు,
ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు...
నవతెలంగాణ
జూపల్లి కృష్ణారావు
నవతెలంగాణ
2015-2023
ANNIVERSARY CELEBRATIONS
8వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
బింగి మద్దిలేటి
సోమశిల గ్రా॥ కొల్లాపూర్ మం॥ నాగర్‌కర్నూల్ జిల్లా
సర్పంచ్ సోమశిల గ్రామం

అభివృద్ధిలో అగ్రగామి కొల్లాపూర్

- లిఫ్టులు మొదలుకొని సంక్షేమం వరకు
- ఉమ్మడి జిల్లాకే ఆదర్శం
- వచ్చే ఎన్నికల్లో గెలుపు ఖాయం
- బీరం హర్షవర్ధన్ రెడ్డి కొల్లాపూర్ ఎమ్మెల్యే



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణలోనే అభివృద్ధిలో కొల్లాపూర్ అగ్ర భాగాన నిలుస్తుంది. లిఫ్టులు మొదలుకొని సంక్షేమం వరకు ఎక్కడ రాజీ లేకుండా అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నాం. ఎవరెన్ని నక్కజిత్తులు వేసినా 2003లో జరిగే ఎన్నికల్లో విజయ దుందుభి మోగించడం ఖాయం. మాయ మాటలు నమ్మి అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేయరాదని కొల్లాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. 8వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన నవ తెలంగాణకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

నవ : అభివృద్ధికి చిరునామా కొల్లాపూర్ అంటున్నారు. మీ అభిప్రాయం చెప్పండి.

బీరం : ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు సాగు, తాగునీరు అందిస్తున్నది కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని నార్లాపూర్ ఎల్లుర్ గ్రామాల పరిధి నుండి అని అందరికీ తెలుసు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదలుపెట్టి 80శాతం పనులు పూర్తి చేశాము. ఇంతకు ముందు మొదలుపెట్టిన కల్వకుర్తి బీమా నెట్టెంపాడు ప్రాజెక్టులను అధిక నిధులు కేటాయించి పనులు పూర్తి చేయించాం. ఈ ప్రాజెక్టుల ద్వారా ఇప్పటికే 8 లక్షల ఎకరాల సాగునీరు అందుతుంది. ఇక్కడినుండే మిషన్ భగీరథ సాగునీరు అందుతుంది. అభివృద్ధికి ఇంతకంటే వేరే ఏమి చెప్పాలి.

నవ : ఎన్నికలకు ముందు మీరు ఇచ్చిన హామీలను ఎంతవరకు అమలు చేశారు

బీరం : 2018 ఎన్నికలకు ముందు ప్రజలకు నేనే ఇచ్చిన హామీలతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేశాము. 2019-21 ఏడాదిలో కోవిడ్ కారణంగా కొంత అభివృద్ధి కొంటుబట్టిన మాట వాస్తవమే. అయితే వెంటనే ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచుకున్నాం. బ్రిడ్జిలు రోడ్లు హార్టికల్చర్ పాలిటెక్నిక్ బీసీ డిగ్రీ కళాశాల హార్టికల్చర్ పాలిటెక్నిక్ బీసీ డిగ్రీ కళాశాల అగ్రికల్చరల్ బీయేస్సి అనేక విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకున్నాం.

నవ : పాలమూరు రంగారెడ్డి నిర్వాసితులకు అన్యాయం జరిగిందన్నమాట వాస్తవం కాదా.

బీరం : నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత పాలమూరు రంగారెడ్డి నిర్వాసితులకు న్యాయమైన పరిహారం వచ్చేలా చర్యలు తీసుకున్నాను. మల్లన్న సాగర్ కు మించి ఎకరాకు రూ 15 లక్షలు ఇచ్చాం. 110 మంది నిర్వాసితులకు 11 కోట్లకు పైగా అందజేశాం. 1000 ఎకరాలకు పైగా 750 మంది కి పట్టాలు ఇచ్చాం.

నవ : సోమశిల సిద్దేశ్వరం బ్రిడ్జి జాతీయ రహదారుల పనుల పై మీ చొరవ ఉందా

బీరం : రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపడం ద్వారానే సోమశిల సిద్దేశ్వరం తో పాటు కల్వకుర్తి వరకు జాతీయ రహదారుల నిర్మాణ పనులకు అనుమతులు వచ్చాయి. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా బీజేపీ నాయకులు మేమే అనుమతులు తెచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం లేకుండా కేంద్రం నేరుగా పనులు మంజూరు చేసే అవకాశాలు లేవు. బ్రిడ్జికి 1700 కోట్లు జాతీయ రహదారికి 800 కోట్లు మంజూరు అయ్యాయి. జాతీయ రహదారి బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తయితే కొల్లాపూర్ వ్యాపార కేంద్రంగా మారుతుంది. ఉమ్మడి జిల్లాలకు పరిచయాలు విస్తరిస్తాయి.

నవ : ఇంకా మీరు చేసిన అభివృద్ధి గురించి వివరించండి.

బీరం : పెంట్లవెల్లి నమాజు కట్ట రిపేరు చేయించాం. పాన్గల్ కోడేరు రోడ్డు వైడెనింగ్ వీపనగండ్ల కొల్లాపూర్ డివైడర్ పనులు తహసిల్దార్ కార్యాలయం నిర్మిస్తున్నాం. కొల్లాపూర్‌లో 100 పడకల ఆసుపత్రి నిర్మించి ఆధునికమైన వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చాం. డయాలసిస్ సైతం ఏర్పాటు చేశాం. 9 కొత్త సబ్ స్టేషన్లు నిర్మించాం. ఒక సీఎం ఆర్ఎస్‌కే 30కోట్లు వెచ్చించాం. ఇక రైతు బంధు రైతు, బీమా వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. దళితబంధు వెయ్యి మందికి, బీసీబంధు 300మందికి ఇవ్వబోతున్నాం. కొల్లాపూర్ మున్సిపాలిటీకి 30 కోట్లు కేటాయించి అభివృద్ధి చేయబోతున్నము. సాకలి మడుగు వాగు బ్రిడ్జికి 40లక్షలు మూలవాగు, ముదుమల వాగు వేదుక రావు తండా బ్రిడ్జి నిర్మిస్తున్నాం. పెంట్లవెల్లి బ్రిడ్జికి 9కోట్లు కేటాయించాము. తూముకుంట బ్రిడ్జి గోవర్ధన బ్రిడ్జి పూర్తి కావస్తుంది. దేవుని తిరుమలాపూర్ రోడ్డు వైడెనింగ్. పూర్తి చేశాం. కల్వపూల్ బద్దుల చెరువుకు 50లక్షలు పెట్టి పనులు మొదలు పెట్టాం. సిసి రోడ్లకు 80లక్షలు సింగోటం, గోపాల్ దిన్నె లింక్ రోడ్డు కెనాల్ పనులు పూర్తి అవుతున్నాయి. గతంలో పేదలు సాగు చేసుకుంటున్న అసత్పూర్ భూములపై ఆదిత్య లక్ష్మణరావు ప్రమేయం ఉండేది. ఇప్పుడు ఆయన పేరును రెవిన్యూ రికార్డుల నుండి తొలగించాము. సాగు యోగ్యమైన భూములను పేదలు అనుభవిస్తున్నారు. సంగినేనిపల్లి కాలువ లక్ష్మీ నరసింహస్వామి టెంపుల్ రోడ్డు, చిన్న దగడ, తూముకుంట రోడ్డు పనులు నడుస్తున్నాయి. ఈదమ్మ నరసింహ స్వామి టెంపుల్ పూర్తి కావస్తుంది.

నవ : ప్రజలకు మీరు ఇచ్చే సూచనలు ఏంటి

బీరం : ప్రజలు చైతన్యం కలిగిన వారు. అందుకే విజ్ఞతతో ఆలోచించండి. గత పాలకుల విధానాలకు బీఆర్ఎస్ విధానాలకు మధ్య ఉన్న తేడా గమనించండి. ఉచిత విద్యుత్తు, రైతుబంధు, కళ్యాణ లక్ష్మి, రుణమాఫీ వంటి పథకాలు అంటే తిరిగి బీఆర్ఎస్‌ని గెలిపించండి. ఎవరైనా ఒకసారి పరిశీలిస్తే గత అభివృద్ధికి ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధికి తేడా గుర్తుపట్టవచ్చు. అందుకే మరోసారి బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని కోరుతున్నా.

అభివృద్ధి బాటలో పాలమూరు

- రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రాజెక్టులు పరుగులు
- ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత యువత నిర్వీర్యం
- 15 ఆగస్టు సందర్భంగా రాజకీయ నాయకులు అభిప్రాయాలు

నవ తెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మనం స్వతంత్ర దినోత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నాం. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత అభివృద్ధి బాటలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పరుగులు పెడుతుంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రాజెక్టులను పూర్తిచేసుకుని లక్షలాది ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు. ఉచిత విద్యుత్తు రైతుబంధు సాగునీరు వల్ల వ్యవసాయానికి మహర్దశ ఏర్పడింది. ఆస్పత్రుల స్థాయి పెంచడం వల్ల వైద్యం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం వల్ల విద్య అందుబాటులోకి వచ్చింది. కాకతీయుల నాటి గొలుసు చెరువుల ను చేయడమే గాక కొన్ని ప్రత్యేకంగా గుర్తించి ట్యాంక్ బండ్లను నిర్మించి సుందరీకరణ చేశారు. నీళ్ల నిధులు నియామకాల విషయంలో రాజకీయ నాయకులు విఫలం అయ్యారని పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. భారతదేశమంతా స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నారు. స్వేచ్ఛ స్వతంత్రం సౌభ్రాతృత్వం వైపు మనం పయనిస్తున్నామని వేడుకల సందర్భంగా నాయకులు సందేశాలు ఇస్తారు. రాజ్యాంగ ఫలాలు సమానంగా అందిన నాడే నిజమైన స్వతంత్రం. ఆదివాసీలు మహిళలపై దాడులు నిలిచిన నాడే మనకు నిజమైన స్వాతంత్రం వచ్చినట్లు. ఒకవైపు స్వతంత్ర వేడుకలు జరుగుతుంటే మరోవైపు యువత బతుకు భరోసా లేక వారు పడుతున్న బాధలను ఏ కరువు పెడుతున్నారు నాయకులు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రధానంగా పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి సాగునీరు అందించడంలో సఫలమయ్యారు. కల్వకుర్తి నెట్టెంపాడు బీమా ప్రాజెక్టులకు మిగిలి ఉన్న పనులు పూర్తి చేసి ఉమ్మడి జిల్లాలో అధికారిక లెక్కల ప్రకారం ఆరు లక్షల అందిస్తున్నారు. వీరికి ఉచిత విద్యుత్తు అందించడమే కాక పంట సాయం ఎకరాకు ఏడాదికి 10000 అందిస్తున్నారు. ఇక కేజీ నుండి పీజీ వరకు ఉచితంగా విద్య అందించడానికి గురుకులాలను ఏర్పాటు చేయడమే గాక ప్రాథమిక విద్యలో ఆంగ్ల మాధ్యమాన్ని చేర్చారు. వేలాది చెరువులను మరమ్మతులు చేయడమే కాక పట్టణాలకు సమీపాన ఉన్న చెరువులను మినీ ట్యాంక్ బండ్లు గా మార్చా రు. నాగర్ కర్నూల్ మహబూబ్నగర్ పెద్ద చెరువులను చూస్తే మనకు హైదరాబాదులోని హుస్సేన్ సాగర్ ట్యాంక్ బండ్ గుర్తుకువస్తుంది. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పేరుతో పేద మహిళల పెళ్లిలకు లక్ష 16 వేలు ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఎల్ఓసి సీఎం రిలీఫ్ ఫండ్ పేరుతో అనేకమందికి వైద్య సహాయం అందిస్తున్నారు. ఇటీవల ఆర్టీసీని ప్రభుత్వంలో కలపడమే గాక వారికి అనేక సదుపాయాలు కల్పిస్తామని హామీలు ఇస్తుంది. గ్రామ సేవకులకు పే స్కేల్ ప్రకటించారు. ఇంకా అనేక సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టే దిశలో తెలంగాణ ప్రభుత్వం పావులు కదుపుతుంది.

రాజ్యాంగ హక్కుల అమలు కోసం ప్రజాస్వామిక వాదులు సిద్ధం కావాలి..

-ఎండి.జబ్బార్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, వనపర్తి



మన దేశానికి స్వాతంత్రం అనేకమంది అసువులు బాసిన ఫలితంగా వచ్చింది. మూడు కోట్ల 90 లక్షల మంది చనిపోయారు. లక్షలాది మంది జైలు పాలయ్యారు. అనేక పోరాటాల ఫలితంగా మనకు స్వతంత్రం వచ్చింది. 1952లో బీ.ఆర్.అంబేద్కర్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాణం జరిగింది. రాజ్యాంగ నిర్మాత పొందుపరిచిన ఏ అంశము అమలు కావడం లేదు. అందరికీ చదువు సాగుభూమి విద్య వైద్యం ఆహారం వంటివి సమానంగా అందడం లేదు. 77 ఏళ్ల కాలంలో నేటికీ 40 కోట్ల మంది నిత్య దరిద్రంలో ఉన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు. రాజ్యాంగం ప్రకారం నిర్బంధ విద్య అమలు కావడం లేదు. నేటికి 74 శాతం మాత్రమే అక్షరాస్యతలో ఉన్నారు. దేశంలో మతతత్వ పాలన కొనసాగుతుంది. అందుకే లౌకికవాదులు ప్రజాస్వామిక అభ్యుదయవాదులు రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలను అమలు కోసం మరో ఉద్యమాన్ని చేపట్టాల్సిన అవసరం ఉంది.

నేటికీ వివక్ష కొనసాగుతుంది..

-ఏ.రాములు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్



77 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో నేటికీ దళితులు మహిళలు ఆదివాసీలపై వివక్ష కొనసాగుతుంది. ప్రశ్నించిన వారిని వేళలో పెడుతున్నారు. రాజ్యాంగ సూత్రాలకు భిన్నంగా పరిపాలన కొనసాగుతుంది. రాజ్యాంగంలో పొందుపరిచిన సెక్యులరిజం ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం ఆర్థిక సమానతలు ఎక్కడ కనబడడం లేదు. దేశంలో ఇటు రాష్ట్రంలో అమానవీయ పాలన కొనసాగుతుంది. అందుకే దుర్మార్గమైన పాల న నుండి ఈ దేశాన్ని విముక్తి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

రారాజ్యాంగాన్ని అపహస్యం చేస్తున్న బీజేపీ..

-చిక్కుడు వంశీకృష్ణ, డీసీసీ అధ్యక్షులు, నాగర్‌కర్నూల్



భారత రాజ్యాంగాన్ని అవమానపరిచే విధంగా బీజేపీ వ్యవహరిస్తోంది. మనుషుల మధ్య విభేదాలు సృష్టించి పబ్బం కడుపుకునేలా వ్యవహరిస్తోంది. సెంటిమెంటును మతోన్మాదులను రెచ్చగొడుతున్నారు. మణిపూర్ మారణకాండ ముమ్మాటికి బిజెపి కుటిలత్వమే. అక్కడ మారణ హోమం జరుగుతుంటే కనీసం ప్రకటన చేయకుండా మోడీ తప్పించుకొని తిరుగుతున్నారు. అందుకే ఈ దేశ ప్రజలు బిజెపి ప్రభుత్వాన్ని బోనాలు నిలబెట్టి శిక్షించడానికి సిద్ధంగా ఉన్నారు.

బీజేపీ మత విధానాలను తిప్పి కొట్టాలి..


-వెంకటయ్య, సీపీఐ రాష్ట్ర నాయకులు, నాగర్‌కర్నూల్



ఈ దేశంలో మతఛాందస్సాన్ని రెచ్చగొట్టి మైనార్టీలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. 77 ఏళ్ల స్వాతంత్రం తర్వాత సైతం నేటికీ ఆకలి పీడనలు ఉన్నాయి. తినడానికి తిండి కట్టడానికి బట్ట లేని వారు ఎందరో ఉన్నారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలను కాపాడాల్సిన ప్రధాని మనుధర్మ శాస్త్రానికి అజ్యం పోస్తున్నారు. ముఖ్యంగా దేశాన్ని మారణకాండం వైపు మళ్లించి మరోసారి ఎన్నికల్లో గెలవడానికి సిద్ధమవుతున్నారు. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడేసిన మోడీకి బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. మణిపూర్ లో మారణ హోమం జరుగుతుంటే నరేంద్ర మోడీ మౌనం ఎందుకోసం. ఆయన వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే దాదుల వెనుక బీజేపీ హస్తము ఉన్నట్లు తెలుస్తోంది. మైనార్టీలు, మహిళలకు రక్షణ లేకుండా చేస్తున్న బీజేపీ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఐక్య ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఆసన్నమైంది.

బీఆర్ఎస్, బీజేపీలు రాజ్యాంగ వ్యవస్థను నాశనం చేస్తున్నాయి..

-జీ.మధుసూధనరెడ్డి, డీసీసీ అధ్యక్షులు, మహబూబ్‌నగర్



కేంద్రంలో మోడీ రాష్ట్రంలో కేసీఆర్ రాజ్యాంగ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నాయి. మణిపూర్లో ఆదివాసీలు మహిళలపై దాడులు చేస్తుంటే చోద్యం చూస్తున్నారు. పోలీసు వ్యవస్థ ఆర్బీని గుప్పిట్లో ఉంచుకొని బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారు. మతాల మధ్య పెట్టడం రాజ్యాంగ వ్యవస్థను అవమాన పరచడమే. దేశంలో రాష్ట్రంలో నియంతల పాలన కొనసాగుతుంది. ఈ డీసీబీఐ వంటి దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులపై దాడులు చేస్తున్నారు. బీసీ బంధు, దళిత బంధు, గృహలక్ష్మి వంటి నోటిఫికేషన్లు బూటకమే. లబ్ధిదారుల నుండి డాటాను సేకరించి ఎలక్షన్లలో మెసేజ్ పంపి లబ్ధి పొందడానికి ఇలాంటి వ్యవహారాలకు పాల్పడుతున్నారు. ప్రజా స్వామ్యవాదులు, మేధావులు, యువకులు, మహిళలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును గమనించి ఎన్నికల్లో సహకరించాలి.

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలం..

-సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులు

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది. దేశాన్ని రావణ కాష్టంగా మార్చి అధికారం కోసం పాకులాడటం మునుపెన్నడూ చూడలేదు. మణిపూర్‌లో జరుగుతున్న మారణహోమం బీజేపీ కుటిల పాలనకు ధర్మనంగా చెప్పవచ్చు. మనం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామా. నేటికి స్వతంత్రఫలాలు అందని వారు అనేకం ఉన్నారు. 40కోట్ల మంది దారిద్రంలో నేటికి 74 శాతం అక్షరాస్యతలో ఉన్నామంటే మన అభివృద్ధి ఎలా ఉందో తెలుసుకోవచ్చు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ లౌకిక తత్వాన్ని మంట గలుపుతోంది. రెండు మతాల మధ్య చిచ్చు లేపి అధికారంలోకి రావాలని చూస్తోంది. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు చూపించడంలో పూర్తిగా విఫలం అయ్యింది. టమాట కిలో రూ.400 అయ్యాయంటే పాలకుల వైఫల్యం కాక మరేమంటారు. అటు కేంద్రం, ఇటు రాష్ట్రం పూర్తిగా ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో వీరిని ఓడించడం ద్వారా రాజ్యాంగ హక్కులను కాపాడుకుందాం.

జెండాను గుండెల్లో ఎగరేద్దాం...



వందల సంవత్సరాల బానిస సంకెల్లనుండి విడిపడి 76సంవత్సరాల కిందట స్వాతంత్ర్య పతాకను ఎగరేసిన మన పూర్వీకుల ఘనతను స్మరించుకోవడం నేడు మనందరి కర్తవ్యం. మూడురంగుల జండా మన అస్తిత్వానికి ప్రతీక. ఆజాదీ కా అమృత్ మహెూత్సవ్ అంటే ప్రస్తుత ఏలికలవలె కేవలం మూడురంగుల జండాను ఎగురేయడం,సంబరాలు చేసుకోవడం ఎంతమాత్రం కాదు. ఆ జండా రెపరెపల వెనుక దాగున్న లక్షలాది గుండెల తపనను, వేలాది జీవితాల త్యాగాలను గుర్తుచేసుకోవడం.మన స్వాతంత్రం ఎంత విలువైనదో, రక్తతర్పణలు చేసిన నాటి త్యాగధనుల దేశభక్తి ఎంతగొప్పదో స్మరించడం, ఆలోచించడం, వారి స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడం. ఇదే త్రివర్ణపతాకానికి మనమిచ్చే నిజమైన గౌరవం.

మనం గొప్పగా చెప్పుకుంటున్న ఈ కాలంలో కూడా ఒంటరిగా పోలీసు స్టేషన్‌కు వెళ్ళడానికి జంకుతున్నాం, వ్యవస్థకు వ్యతిరేకంగా గళమెత్తడానికి భయపడుతున్నాం, సామాజిక మాధ్యమంలో కూడా స్వేచ్ఛగా అభిప్రాయాలను వ్యక్తం చేసే సాహసం చేయలేకపోతున్నాం. అటువంటిది వందల సంవత్సరాల బానిస పాలనలో, దేశం బ్రిటిష్ కబంధహస్తాలలో విలవిలలాడుతున్న కాలంలో దేశ స్వాతంత్రం కోసం ఎలుగెత్తడమే కాదు, తమ ధన మాన ప్రాణాలను తృణప్రాయంగా భారతమాత పాదాలముందు నిండు భక్తితో సమర్పించిన నాటి స్వాతంత్ర యోధుల ఘనతను, వారి నిష్కళంక దేశభక్తిని అందిపుచ్చుకోవడమే నేడు మన ముందున్న కర్తవ్యం. ప్రపంచ చరిత్రలో అత్యంత పాశవిక ఘటనగా నిలిచిపోయిన 'జలియన్ వాలాబాగ్' సంఘటన ప్రపంచానికి తెలియడానికి నెలరోజులకుపైగా పట్టిందంటే నాటి నిర్బంధాన్ని ఏమని వర్ణించాలి!

నేడు సువిశాల భారతదేశం మన కండ్లముందు సుస్పష్టంగా కనిపిస్తున్నది. కానీ, నాడు 500 సంస్థానాల రూపంలో చిన్నాభిన్నంగా ఉన్న ప్రాంతాన్ని ఒక దేశంగా ఊహించుకుని, మాతృదేశ విముక్తికోసం ఎలుగెత్తిన నాటి తరాన్ని ఆదర్శంగా తీసుకోవాల్సింది పోయి మనలో కొందరు వారి చిత్తశుద్ధిని ప్రశ్నించడం, వికృత ఉద్దేశాలను నాటి మహనీయులకు ఆపాదించడం విడ్డూరం, దురదృష్టకరం. సర్వసత్తాక ఘనతంత్ర దేశంలో జీవిస్తూ కూడా విదేశీ పెట్టుబడులకు, సామ్రాజ్యవాదులకు దాసోహమంటున్న కొందరు నేటితరం సూడో దేశభక్తులనేమనాలి? నిర్బంధంలో కూడా రాజీపడకుండా గుండె ధైర్యాన్ని ప్రదర్శించిన, జీవితాలను తృణప్రాయంగా త్యాగంచేసిన నాటి స్వాతంత్ర యోధుల నిజాయితీని, నిష్కళంక దేశభక్తిని, ఔన్నత్యాన్ని దురుద్దేశంతో తూలనాడటం ఆకాశం మీద ఉమ్మేయడమే.

మువ్వన్నెల జండావెనుక దాగున్న మన పూర్వుల ఉద్దేశాలను, ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, కులమతా లకతీతమైన శాంతి,సహనం,సామరస్యాల ఔన్నత్యాన్ని నిలబెట్టడం, కొనసాగించడంలోనే మన దేశభక్తి దాగున్నదనేది అక్షరసత్యం.ఏడున్నర దశాబ్దాల కిందట ఆ స్ఫూర్తిదాతలు మనకందించిన ఆ జయకేతాన్ని నిజంగా ఎగురేయాల్సింది మనింటి గోడలమీదనో, సందుచివర జండాగద్దెలమీదనో కాదు, మన గుండెల మీద.

కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమీక్షా సమావేశం



నవతెలంగాణ-కొల్లాపూర్

కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోనీ మహబూబ్ పంక్షన్ హల్‌లో నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు వంశీకృష్ణ, వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన కొల్లాపూర్ నియోజకవర్గ, మండలస్థాయి కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు పార్లమెంట్ ఇంచార్జ్ పిపీ.మోహన్ చింతలపల్లి జగదీశ్వర్ రావు సాధారంగా స్వాగతం పలికి, శాలువాతో సన్మానించారు. అనంతరం పిపీ.మోహన్ ఈ సమీక్షా సమావేశంలో పాల్గొని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు దిశగా పనిచేయాలని, గ్రామాలలో బూత్ కమిటీలను నియమించి, ప్రతి బూత్‌కు ఒక బూత్ ఏజెంట్‌ను నియమించాలని, అదేవిధంగా పలు అంశాలపై నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణ రావు, ఏఐసీసీ ఓబీసీ సెల్ కో-ఆర్డినేటర్ తమిళనాడు ఇంచార్జ్ కేతూరి వెంకటేష్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అభిలాష్‌రావు, రాష్ట్ర, జిల్లా, తాలుక, బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, యువజన, ఎన్ఎస్‌యూఐ, మైనారిటీ, అధ్యక్షులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా పథకాలను ప్రవేశపెట్టాలి : ఫిజిక్స్ అరుణ్ కుమార్

నవతెలంగాణ - కందనూలు

రాజకీయాలకతీతంగా పథకాలను ప్రవేశపెట్టాలని ఫిజిక్స్ అరుణ్ కుమార్ అన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల, ప్రయివేటు విద్యాసంస్థల సిబ్బంది పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయాలకతీతంగా కొన్ని పథకాలను ప్రవేశపెట్టాలన్నారు. యూనివర్సిటీలలో ఉన్నత చదువులు చదివి,చాలీ చాలని జీతాలతో పనిచేస్తూ, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. గురుకుల, గ్రూప్స్, లెక్చరర్స్ తదితర నోటిఫికేషన్ లకు ప్రిపేర్ అవుతూ ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న లక్షల మంది అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం అదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర ఛైర్మన్ డాక్టర్ కత్తి వెంకటస్వామి, అధ్యక్షుడు రామకృష్ణయ్యసదానందం, నిరంజన్,వేణు,రవి, అశోక్ గౌడు తదితరులు పాల్గొన్నారు.





కుల వృత్తుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి :ఎమ్మెల్యే

నవతెలంగాణ-గండీడ్

మండల కేంద్రం రైతు వేదికలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీబంధు కుల వృత్తులకు ఉమ్మడి గండీడ్ మండలంలో మంజూరైన లక్ష రూపాయల 58 చెక్కులను పరిగి ఎమ్మెల్యే మహేశ్ రెడ్డి పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను,కుల వృత్తుల వాళ్లను అండగా ఉండి ప్రతి ఒకరిని ఆదుకుంటుందన్నారు. రైతులకు రైతుబంధు,రైతు రుణమాఫీ కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్,దళిత బంధు వంటి పథకాలను దేశంలో ఎక్కడలేని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెడుతుందనివారు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి,ఎంపీపీ మాధవి రాజ్ కుమార్ రెడ్డి,వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్,మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపాల్ రెడ్డి,రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు గోపాల్,ఉమ్మడి మండలాల అధ్యక్షుడు పెంట్యా నాయక్,బిక్షపతి, లబ్ధిదారులు, వివిధ గ్రామాల సర్పంచ్లు ఎంపీటీసీలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పంద్రాగస్టు కు పాఠశాల విద్యార్థులే స్వీపర్లు

నవతెలంగాణ - బాలానగర్



బాలానగర్ మండల పరిధిలోని ఈదమ్మ గడ్డ తాండ గ్రామపంచాయతీ ప్రాథమిక పాఠశాలలో పంద్రాగస్టు కు పాఠశాల విద్యార్థులే సోమవారం శుభ్రం చేసుకుంటున్నారు. ఇదేమిటి అని పాఠశాల విద్యార్థులను ప్రశ్నించగా సార్లులు వెళ్లిపోయారు మేమే శుభ్రం చేస్తున్నామని సమాధానం చేప్పారు. పంద్రాగస్టు సందర్భంగా పాఠశాలను స్వీపర్లు శుభ్రం చేస్తూ పెద్దవారిది పసిపిల్లలతో చేయించడం ఏమిటని కొందరు ప్రశ్నించారు.

అభివృద్ధి బాటలో పాలమూరు

- రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రాజెక్టులు పరుగులు
- ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత యువత నిర్వీర్యం
- 15 ఆగస్టు సందర్భంగా రాజకీయ నాయకుల అభిప్రాయాలు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మనం స్వతంత్ర దినోత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నాం. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత అభివృద్ధి బాటలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పరుగులు పెడుతుంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రాజెక్టులను పూర్తిచేసుకుని లక్షలాది ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు. ఉచిత విద్యుత్తు రైతుబంధు సాగునీరు వల్ల వ్యవసాయానికి మహర్దశ ఏర్పడింది. ఆస్పత్రుల స్థాయి పెంచడం వల్ల వైద్యం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం వల్ల విద్య అందుబాటులోకి వచ్చింది. కాకతీయుల నాటి గొలుసు చెరువుల ను చేయడమే గాక కొన్ని ప్రత్యేకంగా గుర్తించి ట్యాంక్ బండ్లను నిర్మించి సుందరీకరణ చేశారు. నీళ్ల నిధులు నియామకాల విషయంలో రాజకీయ నాయకులు విఫలం అయ్యారని పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. భారతదేశమంతా స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నారు. స్వేచ్ఛ స్వతంత్రం సౌభ్రాతృత్వం వైపు మనం పయనిస్తున్నామని వేడుకల సందర్భంగా నాయకులు సందేశాలు ఇస్తారు. రాజ్యాంగ పలాలు సమానంగా అందిననాడే నిజమైన స్వతంత్రం.రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రధానంగా పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి సాగునీరు అందించడంలో సఫలమయ్యారు. కల్వకుర్తి నెట్టెంపాడు బీమా ప్రాజెక్టులకు మిగిలి ఉన్న పనులు పూర్తి చేసి ఉమ్మడి జిల్లాలో అధికారిక లెక్కల ప్రకారం ఆరు లక్షల అందిస్తున్నారు. వీరికి ఉచిత విద్యుత్తు అందించడమే కాక పంట సాయం ఎకరాకు ఏడాదికి 10000 అందిస్తున్నారు. ఇక కేజీ నుండి పీజీ వరకు ఉచితంగా విద్య అందించడానికి గురుకులాలను ఏర్పాటు చేయడమే గాక ప్రాథమిక విద్యలో ఆంగ్ల మాధ్యమని చేర్చారు. వేలాది చెరువులను మరమ్మతులు చేయడమే కాక పట్టణాలకు సమీపాన ఉన్న చెరువులను మినీ ట్యాంక్ బండ్లు గా మార్చా రు. నాగర్‌కర్నూల్ మహబూబ్నగర్ పెద్ద చెరువులను చూస్తే మనకు హైదరాబాదులోని హుస్సేన్ సాగర్ ట్యాంక్ బండ్ గుర్తుకువస్తుంది.

రాజ్యాంగ హక్కుల అమలు కోసం ప్రజాస్వామిక వాదులు సిద్ధం కావాలి..



మన దేశానికి స్వాతంత్రం అనేకమంది అసువులు బాసిన ఫలితంగా వచ్చింది. మూడు కోట్ల 90 లక్షల మంది చనిపోయారు. లక్షలాది మంది జైలు పాలయ్యారు. అనేక పోరాటాల ఫలితంగా మనకు స్వతంత్రం వచ్చింది. 1952లో బీ.ఆర్.అంబేద్కర్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాణం జరిగింది. రాజ్యాంగ నిర్మాత పొందుపరిచిన ఏ అంశము అమలు కావడం లేదు. రాజ్యాంగం ప్రకారం నిర్బంధ విద్య అమలు కావడం లేదు. నేటికీ 74 శాతం మాత్రమే అక్షరాస్యతలో ఉన్నారు. దేశంలో మతతత్వ పాలన కొనసాగుతుంది. అందుకే లౌకికవాదులు ప్రజాస్వామిక అభ్యుదయవాదులు రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలను అమలు కోసం మరో ఉద్యమాన్ని చేపట్టాల్సిన అవసరం ఉంది.

-ఎండి.జబ్బార్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, వనపర్తి

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలం..



కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది. దేశాన్ని రావణ కాష్టంగా మార్చి అధికారం కోసం పాకులాడటం మునుపెన్నడూ చూడలేదు. మణిపూర్‌లో జరుగుతున్న మారణహోమం బీజేపీ కుటిల పాలనకు ధర్పనంగా చెప్పవచ్చు. మనం 77వ స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నాము. నేటికి స్వతంత్ర్యఫలాలు అందని వారు అనేకం ఉన్నారు. 40కోట్ల మంది దారిద్రంలో ఉండి నేటికి 74 శాతం అక్షరాస్యతలో ఉన్నామంటే మన అభివృద్ధి ఎలా ఉందో తెలుసుకోవచ్చు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ లౌకిక తత్వాన్ని మంట గలుపుతోంది. రెండు మతాల మధ్య చిచ్చు లేపి అధికారంలోకి రావాలని చూస్తోంది. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు చూపించడంలో పూర్తిగా విఫలం అయ్యింది. టమాట కిలో రూ.400 అయ్యాయంటే పాలకుల వైఫల్యం కాక మరేమంటారు. అటు కేంద్రం, ఇటు రాష్ట్రం పూర్తిగా ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో వీరిని ఓడించడం ద్వారా రాజ్యాంగ హక్కులను కాపాడుకుందాం.

-సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులు

బీజేపీ మత విధానాలను తిప్పి కొట్టాలి..



ఈ దేశంలో మతమౌఢ్యాన్ని రెచ్చగొట్టి మైనార్టీలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. 77 ఏళ్ల స్వాతంత్రం తర్వాత సైతం నేటికీ ఆకలి పీడనలు ఉన్నాయి. తినడానికి తిండి కట్టడానికి బట్ట లేని వారు ఎందరో ఉన్నారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలను కాపాడాల్సిన ప్రధాని మనుధర్మ శాస్త్రానికి ఆజ్యం పోస్తున్నారు. ముఖ్యంగా దేశాన్ని మారణకాండం వైపు మళ్ళించి మరోసారి ఎన్నికల్లో గెలవడానికి సిద్ధమవుతున్నారు. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడేసిన మోడీకి బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. మణిపూర్ లో మారణ హోమం జరుగుతుంటే నరేంద్ర మోడీ మౌనం ఎందుకోసం. ఆయన వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే దాడుల వెనుక బీజేపీ హస్తము ఉన్నట్లు తెలుస్తోంది. మైనార్టీలు, మహిళలకు రక్షణ లేకుండా చేస్తున్న బీజేపీ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఐక్య ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఆసన్నమైంది.

-వెంకటయ్య, సీపీఐ రాష్ట్ర నాయకులు, నాగర్‌కర్నూల్

బీఆర్ఎస్, బీజేపీలు రాజ్యాంగ వ్యవస్థను నాశనం చేస్తున్నాయి..



కేంద్రంలో మోడీ రాష్ట్రంలో కేసీఆర్ రాజ్యాంగ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నాయి. మణిపూర్లో ఆదివాసీలు మహిళలపై దాడులు చేస్తుంటే చోద్యం చూస్తున్నారు. పోలీసు వ్యవస్థ ఆర్మీని గుప్పిట్లో ఉంచుకొని బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారు. మతాల మధ్య పెట్టడం రాజ్యాంగ వ్యవస్థను అవమాన పరచడమే. దేశంలో రాష్ట్రంలో నియంతల పాలన కొనసాగుతుంది. ఈ డీసీబీఐ వంటి దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నారు. బీసీ బంధు, దళిత బంధు, గృహలక్ష్మి వంటి నోటిఫికేషన్‌లు బూటకమే. లబ్దిదారుల నుండి డాటాను సేకరించి ఎలక్షన్లలో మెసేజు పంపి లబ్ధి పొందడానికి ఇలాంటి వ్యవ హారాలకు పాల్పడుతున్నారు. ప్రజా స్వామ్యవాదులు, మేధావులు, యువకులు, మహిళలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును గమనించి ఎన్నికల్లో సహకరించాలి.

-జీ.మధుసూధన్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షులు, మహబూబ్‌నగర్

నేటికీ వివక్ష కొనసాగుతుంది..



77 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో నేటికీ దళితులు మహిళలు ఆదివాసీలపై వివక్ష కొనసాగుతుంది. ప్రశ్నించిన వారిని జేళలో పెడుతున్నారు. రాజ్యాంగ సూత్రాలకు భిన్నంగా పరిపాలన కొనసాగుతుంది. రాజ్యాంగంలో పొందుపరిచిన సెక్యులరిజం ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం ఆర్థిక సమానతలు ఎక్కడ కనబడడం లేదు. దేశంలో ఇటు రాష్ట్రంలో అమానవీయ పాలన కొనసాగుతుంది. అందుకే దుర్మార్గమైన పాల న నుండి ఈ దేశాన్ని విముక్తి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

-ఏ.రాములు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్

రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్న బీజేపీ..



భారత రాజ్యాంగాన్ని అవమానపరిచే విధంగా బీజేపీ వ్యవహరిస్తోంది. మనుషుల మధ్య విభేదాలు సృష్టించి పబ్బం కడుపుకునేలా వ్యవహరిస్తోంది. సెంటిమెంటును మతోన్మాదులను రెచ్చగొడుతున్నారు. మణిపూర్ మారణకాండ ముమ్మాటికి బిజెపి కుటిలత్వమే. అక్కడ మారణ హోమం జరుగుతుంటే కనీసం ప్రకటన చేయకుండా మోడీ తప్పించుకొని తిరుగుతున్నాడు. అందుకే ఈ దేశ ప్రజలు బిజెపి ప్రభుత్వాన్ని బోనాలు నిలబెట్టి శిక్షించడానికి సిద్ధంగా ఉన్నారు.

-చిక్కుడు వంశీకృష్ణ, డీసీసీ అధ్యక్షులు, నాగర్‌కర్నూల్

ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయవద్దు

- జిల్లా కలెక్టర్ జి.రవినాయక్



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

ప్రజలు ప్రజావాణిలో ఫిర్యాదులు చేసే వాటి పట్ల పరిష్కరించడంలో అధికారులు జాప్యం చేయవద్దని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులను పెండింగ్లో ఉంచవద్దని ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని సూచించారు .ముఖ్యంగా ప్రతి వారం ఫిర్యాదుల పరిష్కారానికి కొంత సమయాన్ని కేటాయించి ఫిర్యాదులు పరిష్కారం అయ్యేలా చూడాలని అన్నారు. రెవెన్యూ భూములకు సంబంధించిన అంశాలపై సంబంధిత తహసిల్దారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు. తక్కిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారుల తో మాట్లాడుతూ వాటి పరిష్కారానికి చొరవ చూపాలని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు, భూసేకరణ స్పెషల్ కలెక్టర్ నటరాజ్ ,జెడ్ పి సి ఈ ఓ జ్యోతి , జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

ముఖ్యమైన డాక్టర్లు లేని జనరల్ ప్రభుత్వ ఆస్పత్రి

- ప్రజాసంఘాల విమర్శ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ముఖ్యమైన డాక్టర్లు లేరని సీబీటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి అన్నారు. సోమవారం ప్రజావాణిలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా అదన కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా జనరల్ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న కార్డియాలజీ గుండె సంబంధిత డాక్టరు ,నరాల న్యూరో డాక్టరు ,రేడియాలజిస్టు స్కానింగ్ డాక్టరు, కిడ్నీ సంబంధిత డాక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వారు అన్నారు. ఖాళీ పోస్టులను అపాయింట్మెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఓపి మందులు ఇచ్చే కౌంటర్లు రెండే ఉండడం వల్ల రోగులు బార్లు తిరి ,గంటల తరబడి నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వారు తెలిపారు. ఆసుపత్రిలో ఎమ్మారై స్కానింగ్ లేకపోవడం ముఖ్యమైన కొన్ని టెస్టులు కూడా అందుబాటులో లేవని, అన్ని రకాల టెస్టులు కలవని ఏ ఒక్కరూ హైదరాబాదుకు రెఫర్ చేయకూడదని ప్రజాప్రతినిధులు డాక్టర్లు చెపుతున్నారని వాస్తవానికి ప్రతిరోజు హైదరాబాదుకు రెఫర్ చేస్తున్నారని వారు తెలిపారు.దుర్వాసన వెదజల్లు తుందని, హాస్పిటల్ లో పరిశుభ్రంగా ఉంచడంతోపాటు రోగులకు అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. కాలిగున్న డాక్టర్ పోస్టు అన్నిటిని భర్తీ చేయాలని కోరారు. అనంతరం విష్ణు వర్ధన్, రాజ్‌కుమార్, శ్రీనివాసులు కేశవులు తదితరులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్,సీఐటీయూ డివైఎఫ్ఐ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రేపటి నుంచి నుంచి సమ్మె

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఆరోగ్యశాఖలో 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న రెండోవ ఏఎన్ఎం లను క్రమబద్ధీకరించకపోతే 16వ తేదీ నుండి సమ్మె చేపడతామని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి రామ్మోహన్ అన్నారు. సోమవారం ప్రజా వాణిలో జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ గల్లీ బస్తీలలో పేదలకు నిత్యం సేవలందిస్తున్న రెండోవ ఏఎన్ఎంల సేవలను ఈ ప్రభుత్వం గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం క్రమబద్ధీకరించాలని అనేకసార్లు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదన్నారు. వివిధ శాఖలలో ఎంతోమంది ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తున్నారు తప్ప ఆరోగ్య శాఖలో ఉన్న వారి గురించి ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించాలని లేనియెడల 16వ తేదీ నుండి సమ్మెలోకి వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జయమ్మ మంజుల అన్నపూర్ణ శ్రీనిధి రాధాపాల్గొన్నారు.

బాలానగర్ తహసీల్దారుగా 'శ్రీనివాస్ రెడ్డి'

నవ తెలంగాణ -బాలానగర్



బాలానగర్ మండల తహసీల్దారుగా శ్రీనివాస్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు.బాలానగర్ లోనే పనిచేసిన శ్రీనివాసులు జడ్చర్లకు బదిలీ అయ్యారు. శ్రీనివాస్ రెడి. వికారాబాద్ జిల్లా నుంచి బాలానగర్ వచ్చి బాధ్యతలు స్వీక రించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్యలు ఉంటే తమ దృష్టికి తెస్తే తక్షణమే పరిష్కారం చేస్తానని తెలిపారు. గ్రామాల్లో సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని కొరారు.

పంద్రాగస్టుకు ఏర్పాట్లు పూర్తి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



దేశ స్వాతంత్ర దినోత్సవానికి మహబూబ్ నగర్ జిల్లా సిద్ధం అయ్యింది. సోమవారం పంద్రాగస్టు వేల వివిధ శాఖల అధికారులు వారి వారి కార్యాలయాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. తోరణాలు వీధి దీపా లతో సంబరాలు జరగడానికి సిద్ధం చేశారు.మువ్వన్నెల జెండా ప్రతి కార్యాలయం, స్వచ్ఛందసంస్థలు విద్యాసంస్థలు,జెండా ఎగురు వేయడానికి సన్నద్ధంఅవుతున్నారు. జిల్లా పరేడ్ గ్రౌండ్లో పోలీసులు రిహెల్సర్ నిర్వహించారు. పట్టణంలోని ముఖ్యమైన కుడల్, చౌరస్తాలు జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర పోలీస్ శాఖ విస్తృత తనిఖీలు చేశారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

మిడ్జిల్ : మండలంలోని వేముల గ్రామానికి సంబంధించిన వడ్డే సత్యమ్మ లకుమల్ల సాయమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఒకరోజు ఇద్దరు చనిపోవడంతో కార్యకర్తలతో సమాచారం తెలుసుకున్న వారి ఇద్దరి మృతి పట్ల సంతాపం తెలియజేసి వారి ఇరు కుటుంబ సభ్యులకు అంత్యక్రియలకు ఒక్కొక్క కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం మృతుని కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ పార్టీ మిడ్జిల్ మండల అధ్యక్షులు బేవిని పాండు పదివేల రూపాయలను అందించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మిడ్జిల్ మండల అధ్యక్షులు మంద భీమ్ రాజ్,బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కేంగురి చిన్న ఆంజనేయులు,వార్డ్ మెంబర్ శ్రీనివాస్ గౌడ్,రైతు సమన్వయ గ్రామ అధ్యక్షులు లింగం గౌడ్, చెన్నయ్య,యువ నాయకులు శేకర్ గౌడ్,నరేష్ నందం,బిఆర్ఎస్ పార్టీ గ్రామసీనియర్ నాయకులు వల్లూరి జంగిలయ్య,వడ్డే వెంకట్ నారాయణ,మంగలి శంకరయ్య, నరసింహా, యాదయ్య, లాలయ్య ,శంకరయ్య,శాంతయ్య,కృష్ణయ్య, చెన్నయ్య, నరసింహా, రామకృష్ణ, వల్లూరి రాజు,తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి

- డిక్కీ అవగాహన సదస్సు
- మంత్రి డా వి శ్రీనివాస్ గౌడ్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



ఎస్సీ, ఎస్టీలు ఉద్యోగాల కోసం కృషి చేయడమే కాకుండా పదిమందికి తామే ఉద్యోగాలు అందించే స్థాయికి ఎదగాలని, ఉత్తమ పారిశ్రామికవేత్తలుగా మారాలని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక,పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సుదర్శన్ ఫంక్షన్ హాల్ లో... డిక్కీ(దళిత్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ) తెలంగాణ చాప్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్సీ, ఎస్టీ యువతకు సమగ్ర వ్యాపార నిర్వహణపై అవగాహన సదస్సును మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా డిక్కీ సభకు హాజరైన ప్రతినిధులను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు... ఎస్సీ ఎస్టీలు ఇంకా పేదలుగానే ఉండకుండా కష్టపడి ఉన్నత స్థానానికి ఎదగాలని ధనవంతులు కావాలని శాసించే స్థాయిలో స్థిర పడాలని మంత్రి ఆకాంక్షించారు. వేలాదిమంది దళి తులను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడంలో డిక్కీ పాత్ర ఎంతో కీలకంగా ఉంద న్నారు. ఎస్సీ, ఎస్టీ మహిళా పారిశ్రామికవేత్తలను చేయడంలోనూ డిక్కీ ఎంతో కృషి చేస్తున్నదన్నారు. దేశ అభివృద్ధికి పన్నులు చెల్లించే స్థాయికి రావాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో డిక్కీ ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేసేందుకు స్థలం కేటాయి ంచడంతోపాటు రూ.10 లక్షల నిధులను కూడా అందజేయనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి డిక్కీ ప్రతినిధులకు తెలిపారు. అడిగిన వెంటనే తమకు స్థలం నిధులు కేటాయించినందుకు మంత్రికి వారు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు, జడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, డిక్కీ రాష్ట్ర అధ్యక్షురాలు దాసరి అరుణ, రాష్ట్ర కోఆర్డినేటర్లు పరమేష్, అరుణ్ కుమార్, రీజినల్ కోఆర్డినేటర్ వెంకటయ్య, గట్టు ఎంపీపీ విజయ్ కుమార్, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాసులు, సైకాలజిస్ట్ లక్ష్మణ్, పాల్గొన్నారు

'ఆందోళన వద్దు ఆస్పత్రి కార్మికులకు న్యాయం చేస్తాం'

.నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులు ఆందోళన చేయొద్దని న్యాయం చేస్తామని ఆర్ ఎం ఓ డాక్టర్ పటేల్ లక్ష్మణ్ ఆమె ఇచ్చారు. సోమవారం ఆస్పత్రిలో జీవో 60 ప్రకారం వేతనాల అమలుకై డిమాండ్ నోటీసుల నేపథ్యంలో ఏజెన్సీ కాంట్రాక్టర్ తో జాయింట్ మీటింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ పి. లక్ష్మణ్ మాట్లాడుతూ:- ఏజెన్సీ నిర్వాహకులు కాలయాపన చేయకుండా తక్షణమే ప్రభుత్వం విడుదల చేసిన జీవో 60 ప్రకారం డిఎంఈ ఆదేశాల ప్రకార శానిటేషన్ పేషంట్ పేరు సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐ లు చెల్లించాలని ఆదేశించారు. ఏజెన్సీ కాంట్రాక్టర్ కార్మికుల సగటు వేతనంలో పిఎఫ్ ఈఎస్ఐ లలో ఎలాంటి కోతలు, అక్రమాలకు పాల్పడిన సహించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ బడ్జెట్ కు సంబంధం లేకుండా కాంట్రాక్టర్ ఎన్ని ఇబ్బందులు ఉన్నా కార్మికులకు ప్రతినెల వేతనాలు పెండింగ్ ఉంచకుండా అందించాలని సూచించారు. టెండర్ గైడెన్స్ ప్రకారం కార్మికుల సంఖ్య లేదని ఫిర్యాదులు వచ్చాయని పూర్తిస్థాయిలో కార్మికుల సంఖ్య ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్మికులకు కనీస వసతులు కల్పించాలని అన్నారు

. దీనికి కాంట్రాక్టర్ పది రోజులు సమయం ఇవ్వాలని వీలైనంత త్వరగా సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని అన్నారు.తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూని యన్ (ఏఐటీయూసీ) నేత పి.సురేష్ మాట్లాడుతూ ఆస్పత్రి టెండర్ దక్కించుకున్న ఏజెన్సీ కాంట్రాక్టర్ ఏడాది పూర్తయిన ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయకుండా వేతనాలు పిఎఫ్ ఈస్ఐ లో భారీ అక్రమాలకు పాల్ప డుతున్నారని ఇప్పటికైనా పర్యాయాలు ఫిర్యాదులు చేశామని. ఏజెన్సీ నిర్వాహకుల మొండి నిర్లక్ష్యం కారణంగానే నిరవధిక ఆందోళన డిమాండ్ నోటీసు ఇచ్చామని. వైద్య శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ చొరవ చూయించి కార్మికులు ఆందోళనకు వెళ్లకుండా సమస్యను పరిష్కరించి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పూర్తిస్థాయి వేతనాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వెంకటేష్, సాయి సెక్యూరిటీ సర్వీసెస్ ఏజెన్సీ నిర్వాహకులు ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,రాఘవేందర్, ఆసుపత్రి యూనియన్ నేతలు కార్మికులు బి.చెన్నయ్య, జే. నరసింహ, మొగులయ్య, బాలకోటి,దేవానంద్, రామకృష్ణ, అంజి,యాదయ్య భీమయ్య,మన్యం, కృష్ణ,మల్లేష్,యుగంధర్ రెడ్డి, నరేష్, పద్మ,సత్యమ్మ, నాగమ్మ, నాగమణి, ,నాగలక్ష్మి, కవిత, ఎల్లమ్మ,ఇందిరా, వరలక్ష్మి, లక్ష్మి,జమున,రాధా, లక్ష్మమ్మ,అనిత తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్,బీజేపీ రెండు పార్టీలు ఒకటే : టి రామ్మోహన్ రెడ్డి

నవతెలంగాణ- మహమ్మదాబాద్

30 ఏళ్ల పాలనతో నియోజకవర్గ అభివృద్ధి పైన నిర్లక్ష్యం చేశారని పరిగి మాజీ ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి అన్నారు.సోమవారం మండల పరిధిలోని దేశ యిపల్లి ఎక్స్ రోడ్ లొ పల్లవి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ముఖ్యఅతిథిగా హాజరై కార్యకర్తలకు దిశనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మండలంలోని ప్రతి గ్రామానికి 100,200వందల ఇందిరమ్మ...ఇండ్లను మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాం అని తెలిపారు. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పరిగి నియోజకవర్గాన్ని 5000 కోట్లు నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పతంలో నడిపించానని చేశానని గుర్తు చేశారు. ఈ ఐదు సంవత్సరాలలో అధికార పార్టీలో ఉండి నిధులను తీసుకరాకుండా...దేవాదాయ భూములను సైతం వదలకుండా అధికార పార్టీ నాయకులు ఆక్రమించారని అన్నారు..రైతులకు సబ్సిడీలు ఎత్తివేసి రైతులను మోసం చేశారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేఎం నారాయణ, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈ రాములు, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం రాఘవేందర్ రెడ్డి,వెన్నచెడ్ సర్పంచ్ పుల్లారెడ్డి, సల్కరిపేట్ సర్పంచ్ జితేందర్ రెడ్డి, ఎంపిటిసి వెంకట్ రాములు,మండల నాయకులు ముకుందం,నరసింహారెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,లక్ష్మీకాంత్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, నాగయ్య,నారాయణ,ఈసా,మధు తదితరులు పాల్గొన్నారు.

మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్

మిడ్జిల్ : తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నారని తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎంపీపీ సుదర్శన్ బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాల్ రెడ్డిలు ఉన్నారు. బాల్ రెడ్డి, సురేష్ మాదిగ, జన్మదిన వేడుక సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు టిఆర్ఎస్ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేశారు. శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షులు పాండు, ఊరుకొండ మండల టిఆర్ఎస్ మండల అధ్యక్షులు గిరి నాయక్ , అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు బాలయ్య, బుచ్చయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సురేష్ మాదిగ, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డి ,నాయకులు జైపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కడయ్య, మాజీ ఎంపీటీసీలు వెంకట శివప్రసాద్, చెన్నయ్య, గంజి శేఖర్, నామిని శీను మంగలి నరసింహ, సుకుమార్, యూత్ మండల అధ్యక్షులు పట్నం బంగారు బి అర్ ఎస్ సోషల్ మీడియా మండల అధ్యక్షులు మంద భీమరాజ్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ పవర్, జగన్ గౌడ్, గోపాలు, రవీందర్, భాస్కర్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

రెండో ఎఎన్ఎం ల సమ్మెను జయప్రదం చేయండి

నవతెలంగాణ- జడ్చర్ల

రెండో ఎఎన్ఎం ల సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య.అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్ నందు పనిచేస్తున్న రెండవ రెండో ఎఎం ఎంలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ, వారికి సిఐటియు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఆగస్టు 16 /08/2023 నుండి నిరవధిక సమ్మె చేయడానికి పూనుకున్నామన్నారు. గత నెలలో 10 ,11తేదీలలో 48 గంటల సమ్మె నిర్వహించామన్నారు. 15 రోజుల్లోపు ఆ సమస్యలు పరిష్కరించాలని కోరారు.కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు సుజాత ,కార్యదర్శి మంజుల, జ్యోతి లక్ష్మి, లలిత ,సుజాత, తదితరులు పాల్గొన్నారు

ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ లకు 3 దరఖాస్తులు

నవతెలంగాణ- మిడ్జిల్

సిఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కోసం 300 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీపీ సుదర్శన్ తెలిపారు. జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు గత నాలుగు రోజుల నుంచి ఎంపీపీ ఛాంబర్ లో ఉచిత దరఖాస్తులు కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. లైసెన్స్ లేకుంటే డ్రైవింగ్ చేస్తే చట్టపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ లో ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి వాడియల్ గ్రామ నాయకులు శ్రీనివాసులు, సోషల్ మీడియా అధ్యక్షులు భీం రాజు,జగన్ గౌడ్,సుకుమార్, వెంకటయ్య, నర్సింహా,సురేష్, చిన్ననాగయ్య, రవీంద్ర, రవీందర్ వెంకటేశ్,రాములు,అంజి, సత్యం ,ప్రభుదాస్, సలీమ్, సమరేందర్ గౌడ్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు

పంచాయతీ కార్యదర్శుల రికార్డులు పరిశీలన

నవతెలంగాణ- మిడ్జిల్

పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వం నియమించిన కమిటీ సభ్యులు ఇన్చార్జి అడిషనల్ కలెక్టర్ యాదయ్య పాలమూరు డిఎస్పి, ఫారెస్ట్ జిల్లా అధికారి, సోమవారం మండలంలోని రాణి పేట వల్లభ రావు పల్లి వాడియాల వేముల గ్రామాలలో నాలుగు సంవత్సరాలు నిండిన పంచాయతీ కార్యదర్శుల రికార్డులను పరిశీలించారు. ఆయా గ్రామాలలో నర్సరీ, పల్లె ప్రకృతి స్మశాన వాటికలో పరిశీలించారు. గ్రామ అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు కీలక పాత్ర పోషించాలని పనుల పట్ల నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని వారు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పనులను పరిశీలించి జిల్లా కలెక్టరును నివేదికలు అందజేస్తామని ఇంచార్జి అడిషనల్ కలెక్టర్ యాదయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ వెంకటేశ్వర్లు, ఆయా గ్రామాల సర్పంచులు మంగమ్మ శ్రీనివాసులు, నిరంజన్, నాగమ్మ సాయిలు, జంగయ్య, ఎంపీడీవో సాయి లక్ష్మి, ఎంపీ ఓ అనురాధ, ఏపీవో రాజేష్, పంచాయతీ కార్యదర్శులు సుదర్శన్, ఖలీల్, మధు కుమార్, వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాలను ఇంటిపై ఎగురవేయాలి

నవ తెలంగాణ - మిడ్జిల్

ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు సోమవారం మండల కేంద్రంలో బిజెపి నాయకుల ఇళ్లపై జాతీయ జెండాలను ఎగురవేశారు. హర్ ఘర్ తిరంగా మహోత్సవం మేరి మాటి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రాజేశ్వర్ ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె తిరుపతి మండల అధ్యక్షులు లాలు, నాయకులు పట్నం జంగయ్య ,రామకృష్ణ ,మహేష్, బీజేవైఎం నాయకులు శేఖర్, చంటి, శ్రీకాంత్ ,అరవింద్ ,హరికృష్ణ, చరణ్, నవీన్, విష్ణు ,తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ హాస్టళ్ల లో కాస్మొటిక్ చార్జీలు పెంచాలి : కేవీపీఎస్

కొత్తకోట : సాంఘిక సంక్షేమ హాస్టళ్ల లో కాస్మొటిక్ చార్జీలు పెంచాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం వెంకట్రాములు అన్నారు. వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ హాస్టల్లో కాస్మొటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. మరుగుదొడ్లు బాగు చేయించాలని పరిశుభ్రత పాటించాలని విద్యార్థుల కు క్రమం తప్పక హెల్త్ చెక్ అప్ చేయించాలని డిమాండ్ చేశారు. భోజనం కూరగాయలు నాణ్య వంతంగా ఉండేలా చూడాలని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు కూడా పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు నారాయణ విద్యార్థులు పాల్గొన్నారు.

నిర్భయంగా ఫిర్యాదు చేయండి

- వనపర్తి జిల్లా ఎస్పి రక్షిత కే మూర్తి

నవతెలంగాణ- వనపర్తి

సమస్య ఏదైనా ప్రజలు నిర్భయంగా స్వేచ్ఛగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో 14 మంది బాధితుల నుంచి ఎస్పి ఫిర్యాదులను స్వీకరించారు. వాటిని పరిశీలించి, సంబంధిత పోలీసు అధికారులకు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చట్ట పరిధిలోని సమస్యలను పరిష్కరించడానికి పోలీసు శాఖ ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. ప్రజలు తమ సమస్యలు నేరుగా వచ్చి ఫిర్యాదు చేయాలని, లేదా ఆపదలో ఉంటే స్థానిక పోలీసులకు గానీ, డయల్ - 100 కు గానీ ఫోన్ చేసి సమస్య తెలపాలన్నారు. సమస్యలపై చట్ట పరంగా తగిన చర్యలు ఉంటాయని ఎస్పి పేర్కొన్నారు. ప్రజావాణిలో 11 భూ సమస్యల గురించి పిటిషన్లు, రెండు పరస్పర గొడవలు, భార్యాభర్తల గొడవపై ఒక ఫిర్యాదు అందిందన్నారు.

బీటీ రోడ్ల నిర్మాణాలకు రూ.4.68 కోట్లు మంజూరు

పెబ్బేరు : పెబ్బేరు మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్మించనున్న బీటీరోడ్లకు పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంటు శాఖల నుండి రూ.4.68 కోట్ల నిధులు మంజూరయినట్లు జడ్పీటీసీ పెద్దింటి పద్మ, వెంకటేష్ బీఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ వనం రాములు తెలిపారు. పెబ్బేరులో నిర్వహించిన ప్రెస్ మీట్లో మాట్లాడారు రంగాపూర్ నుండి రామాపూర్ మధ్యనున్న గుండాల వాగుపై 3.2కిమీల మేర బ్రిడ్జి, బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.2.56 కోట్ల నిధులు మంజూరయ్యాయని చెప్పారు. గుమ్మడం క్రాస్ రోడ్డు నుండి తిప్పాయిపల్లి గ్రామానికి 2.2 కి.మీల మేర బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.1.85 కోట్లు, రామాపూర్ నుండి రామమ్మపేట గ్రామం వరకు 1.7 కి.మీల మేర బీటీ రోడ్డుకు రూ.1.52 కోట్లు, బున్యాదిపూర్ నుండి పెబ్బేరు నిర్మిస్తున్న బీటీ రోడ్డు బ్యాలెన్స్ వర్క్ కోసం 800 మీటర్ల మేర రూ.60 లక్షలు మంజూరు చేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో తిప్పాయిపల్లి సర్పంచు మహేశ్వర్ రెడ్డి, రామమ్మపేట సర్పంచు ఆశన్న, ఉప సర్పంచు నరసింహ, బీఆర్ఎస్ నాయకులు వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, కొండన్న, బీచుపల్లి, ఆంజనేయులు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి హత్య ?

పెబ్బేరు : గుర్తు తెలియని వ్యక్తి హత్యకు గురైన సంఘటన పెబ్బేరు మండలం బిడ్జి రంగాపూర్ సమీపంలో జరిగింది. గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని సోమవారం సాయంత్రం గుర్తించినట్లు ఎస్సై జగదీశ్ రెడ్డి తెలిపారు. సుమారు 30 నుండి 35 సంవత్సరాల వయస్సు కలిగిన వ్యక్తి మృతదేహన్ని పరిశీలిస్తే అతని శరీరంపై కత్తులతో పొడిచినట్లు ఆనవాళ్లు ఉండటంతో పోలీసులు హత్య జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. హత్యాకోణంలో దర్యాప్తు జరుగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

9వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కమిటీల ఏర్పాటు

వనపర్తి : వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో 9వ వార్డు మర్రికుంటలో మాజీ మంత్రి డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి ఆధ్వర్యంలో చీర్ల జనార్దన్ మాజీ ఉపసర్పంచ్ అధ్యక్షతన ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ కమిటీలను సోమవారం ఏర్పాటు చేశారు. 9వ వార్డు పరిధిలో మర్రికుంట, బోనమ్మ తాండ, బిఖ్య తండా, లక్ష్మీ నరసింహ కాలనీ, భగీరథ కాలనీల్లో ఈ కమిటీలను ఎన్నుకున్నారు. వార్డు కమిటీ అధ్యక్షులు చీర్ల మన్యంకొండ సాగర్, ప్రధాన కార్యదర్శి చీర్ల రాజు సాగర్, కోశాధికారి మూడవత్ రాము నాయక్ లను ఎన్నుకున్నారు. అలాగే యూత్ కమిటీ అధ్యక్షులు చీర్ల మణిదీప్ సాగర్, ప్రధాన కార్యదర్శి చీర్ల అనిల్ సాగర్ కోశాధికారి ఆంగోత్ మోహన్ నాయక్లను ఎన్నుకున్నారు. అలాగే మహిళా కమిటీ అధ్యక్షురాలుగా కాగితాల కృష్ణమ్మ, ప్రధాన కార్యదర్శి చీర్ల పద్మ కోశాధికారి గుంటి మణెమ్మలు ఎన్నికయ్యారు. ఎస్టీ సేల్ కమిటీ అధ్యక్షుడిగా పీరు నాయక్, ప్రధాన కార్యదర్శి ఆంగోత్ రాము నాయక్, కోశాధికారి ముడావత్ మంగ్యా నాయక్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమాల్లో వనపర్తి పట్టణ మాజీ అధ్యక్షులు డి కిరణ్ కుమార్, ఫిషర్మెన్ కమిటీ చైర్మన్ నందిమల్ల యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ చీర్ల జనార్దన్, మైనార్టీ సెల్ అధ్యక్షులు సమద్మియా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దివాకర్ యాదవ్, ఎండి బాబా, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు రోహిత్ వనపర్తి పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరసింహ చీర్ల ఆంజనేయులు చీర్ల రాములు రాంజీ నాయక్ భాస్కర్ మెంటపల్లి రాములు ఎల్లయ్య మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు

కొత్తకోట : బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు అని మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు రావుల సురేంద్రనాథ్ రెడ్డి, ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు అన్నారు. సోమవారం కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బూత్ టెక్నికల్ ఇంచార్జిల కోసం వార్డుకు ఇద్దరు చొప్పున యువకులను ఎంపిక చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి నియోజకవర్గంలో కొన్ని కోట్ల నిధులు తీసుకొచ్చి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడాని తెలిపారు. ఊక చెట్టివాగుపై 21 చెక్ డ్యాంలు నిర్మించడాని అన్నారు . అలాగే వాగుపై బ్రిడ్జి, వంతెనలు నిర్మించాడని గుర్తు చేశారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ, కల్యాణ లక్ష్మీ, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, ఎల్ ఓసి లు కూడా అందిస్తూ అందరి అభిమానులు చురగొంటున్నడాని అన్నారు. మళ్ళీ ముచ్చటగా మూడోసారి మా ఆలన్న ఎమ్మెల్యే గా గెలుపొంది మంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శేఖర్ గౌడ్, సిద్ధప్ప, వడ్డే రాములు, ధనుష్, శాంతన్న, లక్ష్మీనారాయణ, హెూటల్ రాజు, గోవర్ధన్, ఇస్రాయిల్, పెద్ద కుర్మయ్య, సాయిలు,రవిందర్ గౌడ్, మురళి, రవి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనం

కొత్తకోట : కొత్తకోట మండల కేంద్రంలోని రాఘవేంద్ర గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన దేవరకద్ర నియోజక వర్గం బ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనము కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి,మహబూబ్ నగర్ జిల్లా పరిషత్ చైర్మెన్ స్వర్ణమ్మ లు హాజరయ్యారు. మొదట రాఘవేంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ బ్రాహ్మణుల కోసం ప్రత్యేకంగా బ్రాహ్మణ పరిషత్ ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రిదని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. అనంతరం బ్రాహ్మణులను కలిసి ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేసిని విశ్వేశ్వర్, గాడిల ప్రశాంత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు బిల్లులపై విచారణ

వీపనగండ్ల : మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో ఉపాధి పథకంలో పనులు చేయకుండా బిల్లులు డ్రా చేసిన విషయంపై జాతీయ గ్రామీణ ఉపాధి పథకం జిల్లా అంబుడ్స్ మెన్ సత్యనారాయణ రెడ్డి గ్రామంలో గ్రామంలో విచారణ చేపట్టారు. గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ బాలకృష్ణ కొంతమంది, గ్రామంలో లేకున్నా హైదరాబాదు ఇతర పట్టణాలలో నివసిస్తున్న వారు జాబ్ కార్డులు కలిగి ఉండి , వారి పేర్ల మీద, గ్రామంలో ఉన్న వారు పనికిరాకుండా పేర్లు నమోదు చేసుకొని వేల రూపాయలు డబ్బులు డ్రా చేసుకున్నారని ఆధారాలతో గ్రామానికి చెందిన చుక్క కర్ణాకర్ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం జిల్లా అంబుడ్స్ మెన్ అధికారికి ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదులో భాగంగా 14 మంది కూలీలను విచారణ చేయగా కొంతమంది కూలీలు ఇతర జాబ్ కార్డులతో పనులు చేయడం జరిగిందని, జాబ్ కార్డ్ లో సింగోటి ఒక పేరు, ఆధార్ కార్డులో లక్ష్మి ఒక పేరు మీద పనిచేసినట్లు గుర్తించామన్నారు. డబ్బు వచ్చిందని వివరాలు స్పష్టంగా చెప్పలేదని వారి పని చేసిన వివరాలు ఆన్లైన్లో పరిశీలించిన తర్వాత డబ్బులు డ్రా చేసిన వివరాలను నివేదిక తయారుచేసి డిస్ట్రిక్ ప్రోగ్రాం అధికారి డిపిసి, జిల్లా కలెక్టర్కు పంపించడం జరుగుతుందని, అవినీతికి పాల్పడి తేలితే ఫీల్డ్ అసిస్టెంట్ పై పై అధికారులు చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. గ్రామస్తులు పనిచేసిన రాలేదు అని సత్యనారాయణ రెడ్డికి ఫిర్యాదు చేశారు కొంతమంది కూలి డబ్బులు మీరు వెంట, టెక్నికల్ అసిస్టెంట్ గంగాధర్, పంచాయతీ కార్యదర్శి రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు

నేటి నుంచి రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలు


నవ తెలంగాణ పెబ్బేరు

రాష్ట్ర ఫుట్ బాల్ అసోసియేషన్ అనుమతి తో వనపర్తి జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 16 నుంచి 19 వరకు పెబ్బేరులో 9వ స్టేట్ ఫుట్ బాల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ సీనియర్ మెన్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ కె. కృష్ణకుమార్ రెడ్డి చెప్పారు. పెబ్బేరులో నిర్వహించిన ప్రెస్ మీట్లో ఆయన మాట్లాడారు. పోటీలను పెబ్బేరు పట్టణంలోని పీజేపీ ఫుట్ బాల్ గ్రౌండ్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరవాత ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోనే ఈ పోటీలను నిర్వహించడం మొదటి సారి అని చెప్పారు. ఉమ్మడి పది పది జిల్లాల నుండి 11 జట్లు 220 మంది క్రీడాకారులు పాల్గొననున్నట్లు తెలిపారు. పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, జిల్లా కలెక్టరు తేజస్ నందు లాల్ పవార్, అసోసియేషన్ స్టేట్ సెక్రటరీ జి.పి పాల్గొననున్నట్లు చెప్పారు.

మార్పు కోసమే మా ప్రయత్నం : మంత్రి

వనపర్తి : సమాజంలో ఎంతో కొంత మార్పు జరగాలని కాంక్షతోని తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. గోపాల్ పేట మండలం పొలికెపాడు మన ఊరు - మన బడి కింద నిర్మించిన పాఠశాల భవనం, ఆరోగ్య ఉపకేంద్రం, సీసీ రహదారికి శంకుస్థాపన, ఆముదాల కుంట తండాలో గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన, చాకల్ పల్లిలో గ్రామపంచాయతీ భవనం, తాబేలుకుంట తండా, గోవులకుంట తండాకు రహదారి నిర్మాణానికి శంకుస్థాపన, రేవల్లి మండలం గొల్లపల్లిలో రోడ్డు నిర్మాణానికి, తల్పునూరులో గ్రామపంచాయతీ భవనానికి రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధిలో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు. గ్రామాలు బాగుంటేనే రాష్ట్రం, రాష్ట్రాలు బాగుంటే దేశం బాగుంటుందన్నారు. పల్లెప్రగతితో తెలంగాణ పల్లెల రూపురేఖలు మారాయన్నారు. పారిశుద్ధ్యం, గ్రామంలోని అవసరాల కోసం దేశంలో గ్రామ పంచాయితీకి ఒక ట్రాక్టర్ ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని గుర్తు చేశారు. ప్రతి గ్రామానికి వైకుంఠధామాలు ఏర్పాటుచేసి దశాబ్దాలుగా స్మశానాలు లేక పడ్డ ఇబ్బందులకు స్వస్తిపలికామన్నారు. ప్రతి గ్రామానికి పల్లె ప్రకృతివనాలను ఏర్పాటు చేసిన ఏకైక రాష్ట్రం మనదేనన్నారు. ఇంటింటికి సురక్షిత మంచినీరు అందిస్తున్న ఏకైక రాష్ట్రం మనదే అన్నారు. విద్య, వైద్యం, కరంటు, వ్యవసాయం, ఉపాధి రంగాలలో 9





ఏళ్లలో సమూల మార్పులు తీసుకువచ్చామన్నారు. సాగునీటి రాకతో పల్లెల నుండి వలసలు తగ్గాయన్నారు. పల్లెకు ఇతర రాష్ట్రాల కూలీల వలసలు మొదలయ్యాయన్నారు. ఆకలి కోసం అల్లాడిన స్థితి నుండి దేశానికి అన్నపూర్ణగా ఎదిగామన్నారు. ఇది తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, కేసీఆర్ నాయకత్వం మూలంగానే సాధ్యం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్పేట మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు బి ఆర్ ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సామాజిక అంశాల మీద పిల్లలకు అవగాహన కల్పించాలి

సామాజిక అంశాలపై పిల్లలకు అవగాహన కల్పించాలని, మాతృమూర్తులు ఈ విషయంలో పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సూచించారు. వనపర్తి నియోజకవర్గ మహిళా ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఉద్దేశించి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్పందించారు. అవకాశాలు ఎప్పుడు ? ఎవరికి ? ఎలా ? వస్తాయో చెప్పలేమని, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాజకీయ అవకాశాలైనా, వ్యక్తిగత అవకాశాలైనా ఇందులో ఉండొచ్చని సూచించారు. మహిళలకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభించాలన్నారు. దానికోసం భవిష్యత్ లో నియోజకవర్గంలో ఆహార ఆధారిత పరిశ్రమలు పెట్టాలని ఆలోచిస్తున్నామన్నారు. మహారాష్ట్రలో పరిశ్రమల అధ్యయనానికి డీఆర్ డీఎ సీసీలను పంపించామన్నారు. వారి అనుభవాలను తీసుకుని ముందుకు సాగుదామన్నారు.



అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి

రేవల్లి : మండల కేంద్రంలో మంత్రి నిరంజన్ రెడ్డి సోమవారం గ్రామంలో పాత తండా గ్రామ పంచాయతీలో కమిటీ హల్ భవనం , తల్పునూర్ గ్రామంలోని గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవాలు చేశారు. అలాగే నూతన కార్యక్రమముల శంకుస్థాపన పనులను ప్రారంభించిన " ఉర్దూ పాఠశాల కాంపౌండ్ వాల్, సబ్ సెంటర్ , చర్చి కాంపౌండ్ వాల్ " ను శంకుస్థాపన చేసి మధ్యాహ్నం భోజనం చేసుకొని తదానంతరం గొల్లపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ భవనం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు ఎంపీపీ సేనాపతి, జెడ్పిటిసి భీమయ్య, " ఎంపీటీసీలు శ్రీశైలం, చిన్న కృమతి రెడ్డి " నాగర్ కర్నూల్ మార్కెట్ డైరెక్టర్తెప్ప సురేష్, (సర్పంచులు) గౌతమి శివరాం రెడ్డి, నాగపూర్ జ్యోతి శ్రీను, పార్వతమ్మ తిరుపతయ్య, గొల్లపల్లి సర్పంచ్ సునీల్ కుమార్, సింగిల్ విండో లోడే రఘు, సురేందర్ రెడ్డి, రేవల్లి గ్రామ రైతు బంధు అధ్యక్షుడు కాల కుర్మయ్య, వార్డ్ మెంబర్స్, మండల పార్టీ అధ్యక్షులు, యువత అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మరియు మండల ప్రజానికం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

రాజ భవనాన్ని మైసూర్ ప్యాలెస్ లా మారుస్తా : మంత్రి

వనపర్తి : రాజభవనాన్ని పూర్తి స్థాయిలో పునరుద్ధరించి మైసూర్ ప్యాలెస్ లా మారుస్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మార్నింగ్ వాక్ లో భాగంగా వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలను రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ అత్యంత వైభవోపేతంగా పునరుద్ధరిస్తామని, ఇది వనపర్తి కీర్తి కిరీటం అని మంత్రి చెప్పారు. వనపర్తి రాజభవనానిది వందేళ్లకు పైబడిన చరిత్ర అన్నారు. దీనిది అరుదయిన నిర్మాణశైలి అని, 24 ఎకరాల ప్రాంగణాన్ని గతంలో కళాశాలకు కేటాయించారని మంత్రి చెప్పారు. కాలక్రమంలో పోషణ లేక ఈ రాజభవనం కొంత దెబ్బతిన్నదన్నారు. చారిత్రక భవనాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత మన మీద ఉన్నదన్నారు. వనపర్తి వాసుల ఆకాంక్ష మేరకు ఈ విషయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. కళాశాల భవనం, విద్యార్థిని, విద్యార్థుల వసతిగృహాల నిర్మాణానికి సీఎం కేసీఆర్ రూ.22 కోట్లు కేటాయించారన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేక నిధుల నుండి కేటాయించినందుకు వనపర్తి ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. పూర్తి స్థాయిలో భవనాన్ని పునరుద్ధరించి వినియోగం లోకి తెస్తామన్నారు. నియోజకవర్గంలోని వివిధ రహదారుల నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులు విడుదలయ్యాయని మంత్రి చెప్పారు. గత 70 ఏళ్లలో ఎన్నడూ ఇంతలా నియోజకవర్గానికి నిధులు విడుదలైన దాఖలాలు లేవన్నారు. ప్రజలు ఆశించిన, ఊహించిన దానికన్నా ఎక్కువ అభివృద్ధి చేసి ప్రజలిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నామని మంత్రి చెప్పారు. మంత్రి వెంట బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బి ఎస్ కేశవ్, పట్టణ ప్రముఖులు కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వాతంత్ర వేడుకలకు సర్వం సిద్ధం

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ- వనపర్తి

స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో వచ్చిన భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. సోమవారం ఉదయం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రజావాణి హాల్లో ప్రజల నుండి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ రోజు మొత్తం 60 ఫిర్యాదులు వచ్చాయి. అనంతరం జిల్లా అధికారులతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో దేశ అభివృద్ధికి మన వంతుగా పునరంకితం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి చేరుకోవడానికి చేపట్టాల్సిన చర్యలపై ప్రణాళికలు చేసుకోవాలన్నారు. మన జిల్లాలో వనరులు పుష్కలంగా ఉన్నాయని, కష్టపడే రైతులు, శ్రామికులు ఉన్నారని వారికి సాంకేతికత, నైపుణ్య సామర్థ్యాలను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఇజ్రాయిల్ లాంటి చిన్న దేశం



తగినంత వనరులు లేకున్నా సాంకేతికంగా అభివృద్ధి సాధించింది ఆర్థికంగా, సైనికంగా ఎదిగిందన్నారు. భారత దేశంలో పుష్కలమైన వనరులు, శీతోష్ణస్థితి ఉందన్నారు. ప్రజలకు విద్యా ఆర్థిక క్రమశిక్షణలు అందించాల్సిన బాధ్యత ఉందని, సంక్షేమ పథకాలను అర్హులైన పేద ప్రజలకు అందినప్పుడే పథకం విజయవంతం అయినట్లని తెలియజేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు మెండుగా ఉన్నాయని, దోమలను ఎప్పటికప్పుడు నివారించాల్సిన అవసరం ఉందన్నారు. మున్సిపాలిటీ, వైద్య శాఖలు సమన్వయంతో పని చేసి మురుగు నీరు నిల్వ లేకుండా చూడాలని, ఎప్పటికప్పుడు పరిశుభ్రత చర్యలు తీసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియచేశారు. అనంతరం జాతీయ కుష్టు వ్యాధి నివారణ దినోత్సవం పై గోడ పత్రికను విడుదల చేశారు. అదనపు కలెక్టర్ యస్. తిరుపతి రావు, డి.ఆర్డీవో పి.డి నర్సింహులు, స్పెషల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియని స్పష్టంగా ఆదేశాలివ్వాలి : సీపీఐ(ఎం)

వనపర్తి : జిల్లాలో గృహలక్ష్మి పథకం అమలు ప్రక్రియ నిరంతర ప్రక్రియగా పాటిస్తామని ప్రభుత్వం చెబుతుందని, కాబట్టి జిల్లా కలెక్టర్ స్పష్టంగా ఆదేశాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బార్ డిమాండ్ చేశారు. సోమ వారం జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) జిల్లా కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆగస్టు 8 నుండి 10వ తేదీ వరకు దరఖాస్తులు పెట్టమని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని, వేల మంది పేదలు దరఖాస్తులు పెట్టుకున్నారని, దరఖాస్తులకు ఎంపీడీవోలు



రసీదులు ఇవ్వలేదని ఇది సరైనది కాదన్నారు. వెంటనే ప్రభుత్వం దరఖాస్తుదారులకు రసీదులు ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ. 3 లక్షలకు రెండు గదులు నిర్మించు కోవడానికి సాధ్యం కాదని, రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ. 10 లక్షలు మంజూరు చేసి ప్రభుత్వ నిబంధనలు మార్చాలన్నారు. వెంటనే ఈ ప్రక్రియ ప్రారంభించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గం డిమాండ్ చేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఎస్.గోపి పాల్గొన్నారు.

ఆశాలకు 18 వేల వేతనం ఇవ్వాలి : సీఐటీయూ

నవతెలంగాణ- వనపర్తి

ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ. 18,000/-లు నిర్ణయించాలని, లేదంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె. సునిత డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఆశా వర్కర్ల విస్తృత సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు గిరిజ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు హాజరై ప్రసంగించారు. ఆశ వర్కర్స్



గత 18 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారని, అయిన వీరికి ఇప్పటివరకు ఫిక్స్ వేతనం నిర్ణయం చేయకుండా ప్రభుత్వాలు మోసం చేస్తున్నా యన్నారు. ఈ కాలంలో నిత్యవసర వస్తువుల ధరలు అనేక రేట్లు పెరిగాయని మరోవైపు గతంతో పోలిస్తే పని భారం కూడా బాగా పెరిగిందన్నారు. ఆశ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె . సునిత మాట్లాడుతూ ఆశాలకు గతంలో ఇచ్చిన హామీలు కూడా ప్రభుత్వం ఇంకా అమలు చేయడం లేదని, రిజిస్టర్ ఇవ్వలేదని, యూనిఫామ్ క్వాలిటీ ఉండటం లేదని, అనేక ప్రాంతాల్లో రెస్ట్ రూమ్ లు కూడా ఏర్పాటు చేయలేదని, జాబ్ చార్ట్ కూడా ఇంకా ఇవ్వలేదని, దీనివల్ల అనేక రకాల పనులు ఆశ వర్కర్లు చేయాల్సి వస్తుందని పని భారం పెరిగి ఆశ వర్కర్లు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో ఆశ యూనియన్ జిల్లా ఆఫీస్ బేరర్స్ భాగ్య, శాంతమ్మ , లత , బాల కిష్టమ్మ , శ్యామల, ఇందిర , సుజాత , అనసూయ, కల్పన , ఈశ్వరమ్మ, రాధ తదితరులు పాల్గొన్నారు.

ఊరుకొండ మండలానికి అండగా ఉంటా : అనిరుద్ రెడ్డి



నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని.. ఇప్పటివరకు అధికారంలో ఉండి కూడా ఏమాత్రం పట్టించుకోని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ఊరుకుండ మండలం పై చిన్నచూపు ఎందుకని టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుద్ రెడ్డి విమర్శించారు. సోమవారం ఊరుకొండ మండలంలోని తిమ్మన్నపల్లి, రేవల్లి, రాచాలపల్లి, మాదారం, గుడి గాని పల్లి గ్రామాలలో ప్రజాహిత పాదయాత్ర ప్రజల సమక్షంలో నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు. ఆయా గ్రామాల్లోని అంబేద్కర్, చాకలి ఐలమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రబ్బాని, తిరుపతిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, అయూబ్ పాషా, రమేష్ నాయక్, వెంకటయ్య గౌడ్, నాయక్, సమ్మి, గోపాల్, జగదీష్, శివలీల రాజు, శ్యాంసుందర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, వెంకటమ్మ శ్రీనివాస్, యాదయ్య గణేష్, దయాకర్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబాన్ని నాయకుల పరామర్శ

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం పట్టణ కేంద్రానికి చెందిన గెంటీల కుర్వ నారాయణ సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు.మార్కెట్ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి,స్థానిక సర్పంచ్ రామ్ నారాయణ బీఆర్ఎస్ నాయకులతో కలిసి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.వీరి వెంట మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా,సీనియర్ నాయకులు వాసిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ సత్యం యాదవ్, దళిత బంధు మండల అధ్యక్షులు శ్రీనివాసులు,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మనోజ్ కుమార్,బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు శివనారాయణ ఉన్నారు.

చేసిన అభివృద్ధిని చెప్పుకుందాం : మంత్రి

వనపర్తి : బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చెప్పుకుందామని బిఆర్ఎస్ మహిళా నేత సింగిరెడ్డి వాసంతి మహిళా నేతలకు సూచించారు. వనపర్తి బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మహిళా ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ మహిళా నేత సింగిరెడ్డి వాసంతి, ఫౌండర్స్ ల్యాబ్ సీఈఓ, వీ హబ్ మాజీ వైస్ ప్రెసిడెంట్ కాసర్లగడ్డ శకుంతల , బీఆర్ఎస్ ని యోజకవర్గ సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. గడప గడపకూ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. గ్రామ, గ్రామాన అభివృద్ధి పనులు జరిగాయన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, అమ్మవడి, ఆరోగ్యలక్ష్మి, న్యూట్రిషన్ కిట్, వితంతు, ఒంటరి మహిళలకు, బీడీ కార్మికులకు, ఆసరా ఫించన్లు, కేసీఆర్ కిట్, బాలికల గురుకుల విద్యాలయాలు, షీ టీంలు, మహిళలకు చట్టసభలలో 50 శాతం ప్రాతినిధ్యం ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే అమలవుతున్నాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

కేఎల్ఐ ఆయకట్టుకు సాగునీరు విడుదల

వనపర్తి : గుడిపల్లి రిజర్వాయర్ నుండి కేఎల్ఐ ఆయకట్టుకు సాగునీరు విడుదల చేశారు. ప్యాకేజీ 29 కల్వకుర్తి వైపు, ప్యాకేజీ 30 నుండి అచ్చంపేట వైపు సాగునీరు విడుదల చేశారు. గుడిపల్లిలో మూడు మోటార్లతో సాగునీరు ఎత్తిపోత కొనసాగుతుంది. మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు నీటిని అధికారులు విడుదల చేశారు. కాలువల పరిధిలోని చెరువులు, కుంటలను త్వరత్వరగా నింపాలని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సూచించారు.

సీసీ రోడ్ల పనులు ప్రారంభం

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో గత శనివారం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి భూమి పూజ చేసిన రోడ్ల పనులు సోమవారం నేతాజీ నగర్ నందు ప్రారంభించారు. పనులు మున్సిపల్ పాలకవర్గం దగ్గరుండి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాది నిర్మూలనకు తోడ్పడాలి

- వైద్యాధికారిణి డాక్టర్ భవాని రెడ్డి

మదనాపురం : కుష్టు వ్యాది నిర్మూలనకు తోడ్పడాలని డాక్టర్ భవాని రెడ్డి అన్నారు.మదనాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సమావేశాన్ని ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు.మైకో బాక్టీరియం లెప్ర అనే బ్యాక్టీరియ వల్ల వచ్చే వ్యాధి అని తెలిపారు.వయసుతో సంబంధం లేకుండా వ్యాధి రావచ్చన్నారు.యండిటి చికిత్స ఇస్తే నయం అవుతుందని వెల్లడించారు. కుష్టు వ్యాధి మచ్చలు సహజ చర్మపు రంగు కంటే తక్కువ లేదా ఎరుపులో గాని రాగి రంగులో ఉంటే వ్యాధి లక్షణాలు ఉన్నట్లన్నారు.మచ్చపై స్పర్శ,నొప్పి ఉండదని సూచించారు.ప్రజలకు ఈ లక్షణాలు కలిగి ఉంటే సంబంధిత వైద్య సిబ్బందికి సమాచారం ఇచ్చి చికిత్స పొందాలన్నారు.కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ప్రమీల,సిబ్బంది సురేష్ గౌడ్,శ్రీకాంత్,ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రాగి జావాతో రక్తహీనత నివారణ

వీపనగండ్ల : రాగి జావ తో విద్యార్థుల్లో రక్తహీనత నివారించవచ్చని ఎంపీపీ కమలేశ్వరరావు అన్నారు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు ఆధ్వర్యంలో రాగిజావను ఎంపీపీ కమలేశ్వరరావు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాగిజావతో విద్యార్థుల్లో ఇనుము క్యాల్షియం అధికంగా ఉండి రక్తహీనత నివారించవచ్చు అన్నారు అదేవిధంగా వంట చేసే నిర్వాహకులకు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు కార్యక్రమంలో సర్పంచ్ నరసింహారెడ్డి ఎంపిటిసి భాస్కర్ రెడ్డి ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజులా దేవి ,నాగేశ్వరమ్మ, సిఆర్పి వెంకటేష్ తదితరులు ఉన్నారు

విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ


ఆత్మకూరు : ఆత్మకూరు మండల పరిధిలోని బాలకృష్ణ పురం గ్రామంలో సోమవారం పాఠశాల , ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల యందు గ్రామ యువకులు ఆధ్వర్యంలో 150 మంది విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు చిరంజీవి, రమేష్, సురేందర్,మహేష్, గంగారం ,హరి, రాజు, పాఠశాల ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

అజ్జకోలు ఉన్నత పాఠశాల ముస్తాబు

మదనాపురం : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మండలంలోని అన్ని కార్యాలయాలు, పాఠశాలలు ముస్తాబయ్యాయి. ముఖ్యంగా అజ్జకోలు గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అథిక్ అహ్మద్ గ్రామస్తుల సహకారంతో ప్రత్యేకంగా చొరవ తీసుకుని సరికొత్త విధానంలో అలం కరించారు.

శక్తి సూపర్ షీ కార్యక్రమం

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు సోమవారం రాష్ట్ర యూత్ కాంగ్రెస్ గెలుపు మేరకు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శక్తి సూపర్ షే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువజన సంఘం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తులసిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్, మండల మహిళా సంఘం అధ్యక్షులు విజయలక్ష్మి ,మాజీ అధ్యక్షులు రహిమతుల్లా ,మండల పార్టీ జనరల్ కార్యదర్శి దోమ శ్రీనివాస్ రెడ్డి మండల యువజన సంఘం అధ్యక్షుడు కుమారి రాజు తదితరులు పాల్గొన్నారు.



కాంట్రాక్ట్ ఏఎన్ఎంల నిరవధిక సమ్మెకు సిద్ధం



కందనూలు : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్టు పద్ధతిన పని చేస్తున్న కాంట్రాక్టు ఈసీ ఏఎన్ఎం, సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని ఈ నెల 16 నుండి జరిగే నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు పిలుపునిచ్చారు. సోమ వారం ప్లాకార్డులతో జిల్లా కేంద్రంలో నిరసన తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 16 సంవత్సరాల నుండి సెకండ్ ఏఎన్ఎంలు గ్రామాల్లో పనిచేస్తున్న నేటికీ పర్మనెంట్ చేయకపోవడం చాలా దుర్మార్గం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ప్రతి నెలలో అన్ని రకాల పనులు చేయిస్తూ కేసీఆర్ కిట్టు, ఆన్‌లైన్‌లో, ఐహెచ్ఐపీ, డబ్ల్యూసీ, బాకర్స్, 32 రికార్డు లను ఆన్‌లైన్ చేస్తూ 24గంటలు పని చేస్తూ చాలా ఇబ్బందులకు గురవుతున్నా రని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంట్రాక్ట్ ఏఎన్ఎంలో కృష్ణ వేణి లక్ష్మీనరసమ్మ కళావతి జ్యోతి పరిమళ హైమావతి సుగుణ పాల్గొన్నారు.

బల్మూరు : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని 16వ తేదీ నుండి సమ్మె చేస్తున్నట్లు వైద్యాధికారి ప్రశాంతికి సమ్మె నోటీసు అందజేశారు. మండల కేంద్రం బలమూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలు మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా నిరుత్సాహపరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రాల్లో సమ్మె చేసిన ప్రభుత్వం స్పందించకపోవడంతో మండల కేంద్రాలలో కూడా సమ్మె కొనసాగించేందుకు రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందని అందులో భాగంగానే 16వ తేదీ నుండి సమ్మె నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో తిరుపతమ్మ లక్ష్మి ఉన్నారు.

మైసమ్మ ఆలయ నిర్మాణానికి రూ.5లక్షలు

ఉప్పునుంతల : మండల పరిధిలోని పెద్దాపురం గ్రామంలో కడ్తల్ మైసమ్మ(వంశ రాజులు) ఆలయ నిర్మాణానికి రూ.5లక్షలు స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మంజూరు చేసినట్లు దానికి సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని సోమవారం సర్పంచ్ శిరీష రవీందర్‌రావులకు అందించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా పెద్దాపూర్ గ్రామానికి చెందిన వంశ రాజుల సంఘం తరఫున స్థానిక ఎమ్మెల్యే, గ్రామ సర్పంచ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

'సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం దేశానికే ఆదర్శం'



పెద్దకొత్తపల్లి : సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శ మని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో రూ.65లక్షలతో నూత నంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనం, గోదాంసముదాయంను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ మావిళ్ళపల్లి విష్ణు వర్ధన్‌రెడ్డి, డీసీసీబీ మేనేజర్ షాహిదా బేగం, డీసీఓ నాగర్‌కర్నూల్ పత్య నాయక్, సీఈవో వెంకటస్వామి గౌడ్, జడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, కొత్తపేట సింగిల్ విండో అధ్యక్షుడు కట్ట రాజేందర్ గౌడ్, పెద్దకొత్తపల్లి సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుజ్జల రమేష్, పీఏసీఎస్ చైర్మన్ కోడేరు చిన్నారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తూముకుంట రామన్ గౌడ్, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు గణేష్‌రావు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పి.నాగ రాజు, ఎంపీటీసీలు ప్రతాప్ రెడ్డి, రామచంద్రయ్య, వెంకటస్వామి, యువసేన తాలూకా నాయకులు రవి నాయక్, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్‌రావు, మాజీ జడ్పీటీసీ సింగారం వెంకటయ్య, మేకల చంద్రయ్య బీఆర్ఎస్ యువ నాయకులు విష్ణువర్ధన్ యాదవ్, రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

దివ్యాంగులకు రాంపులు, వీల్ చైర్లు ఏర్పాటు చేయాలి

కందనూలు : నాగర్‌కర్నూలు జిల్లాలో సెప్టెంబర్ 15న జరిగే టెట్, సెప్టెంబర్ 20న జరిగే ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ ఉద్యోగ పరీక్షల్లో పాల్గొని పరీక్షలు రాసే దివ్యాంగులకు రాంపులు, వీల్ చైర్లు ఏర్పాటు చేయాలని సోమవారం జాతీయ వికలాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు కోట్ల గౌతమ్, ప్రధాన కార్యదర్శి పులిజాల బాలీశ్వర్ జిల్లా కలెక్టర్‌కు సోమవారం లేఖ రాశారు. గతంలో జరిగిన గ్రూప్ 1, 4 పరీక్షల్లో రాంపులు, వీల్ చైర్ల ఏర్పాటు లేకపోవడంతో దివ్యాంగులు ఇబ్బంది పడ్డారని గుర్తు చేశారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి అలాంటి లోపాలు జరగకుండా చూడాలని కోరారు.

'కేసిఆర్ అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించాలి'



కొల్లాపూర్ : కేసీఆర్ అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించాలని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని మహబూబ్ ఫంక్షన్ హాల్ జిల్లా నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల డీసీసీ అధ్యక్షులు వంశీకృష్ణ, రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సమావేశానికి ముఖ్య అతిథిగా కర్ణాటక పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు పీవీ.మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని బూతుస్థాయి నుంచి కార్యకర్తలందరూ పార్టీ కోసం కష్టపడి పని చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం కేవీ మోహన్ జూపల్లి శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ, ఓబీసీ జాతీయ కో-ఆర్డినేటర్ కేతూరి వెంకటేష్, పీసీసీ ప్రధాన కార్యదర్శి రంగినేని అభిలాష్ రావు, పీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావు, కాంగ్రెస్ ముఖ్య నాయకులంతా ఐక్యత రాగాన్ని పాటించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్ని మండలాల, గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్, కాంగ్రెస్ అన్ని రకాల అనుబంధ విభాగాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తుల ఆహ్వానం

కందనూలు : అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం క్రింద ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి యు.రాంలాల్ సోమ వారం ఒక ప్రకటనలో తెలుపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ ఓవ ర్సీస్ విద్యానిధి ద్వారా ఉన్నత చదువులకు అందించే ఆర్థిక సాయానికి జిల్లా విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుచున్నామన్నారు. అమెరికా, ఇంగ్లాండ్, కెనడా, స్విట్జర్లాండ్, ఆస్ట్రేలియా, సింగపూర్, జర్మనీ, న్యూజిలాండ్, జపాన్, ఫ్రాన్స్, సౌత్ కొరియా మొదలగు దేశాలలో ఉన్నత చదువులకు (Post Graduation) వెళ్లవచ్చని పేర్కొన్నారు. ఆసక్తి గల నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఎస్సీ విద్యార్థులు http://telanganaepass.cbu-gov.in ద్వారా సెప్టెంబర్ 30లోగా దరఖాస్తులు చేసుకోవలని తెలిపారు.

16న సర్వసభ్య సమావేశం

ఉప్పునుంతల : మండల సర్వసభ్య సమావేశం బుధవారం ఉదయం 10.30గంటలకు స్థానిక ఎంపీపీ అరుణా నర్సింహారెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ లక్ష్మణరావు సోమవారం ఒక ప్రటనలో తెలిపారు. సమావేశానికి అచ్చంపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు, నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నందున మండలంలోని అన్ని శాఖల అధికారులు విధిగా హాజరుకావాలని కోరారు. డీసీసీబీ అధ్యక్షులు, సింగిల్విండో చైర్మన్, మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్లు హాజరు కావాలని ఎంపీడీఓ కోరారు.

ఇలాంటి కేసులకు భయపడేది లేదు

బిజినేపల్లి : మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో మండల బీఆర్ఎస్ నాయకులు నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిపై న్యాయస్థానంలో కాంగ్రెస్ నాయకులు వేసిన కేసును విచారించి మర్రి జనార్దన్‌రెడ్డి ఎన్నిక సక్రమమేనని తీర్పునిచ్చిన సందర్భంగా బిజినపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు తుపాకులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు పులేందర్‌రెడ్డి, బాలస్వామి పలువురు సర్పంచులు కాంగ్రెస్‌కు ఇవి చివరి రోజులని మర్రి జనార్దన్ రెడ్డిపైన తప్పుడు కేసులు వేస్తే ప్రజలు సహించరని మరొకసారి ఇలాంటి తప్పుడు కేసులు పెడితే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

బిజినేపల్లి : మండల పరిధిలోని గుడ్లనర్వ గ్రామంలో అనారోగ్యంతో కొడిదల కాశన్న సోమవారం ఉదయం మరణించారు. విషయం తెలుసుకుని గుడ్లనర్వ గ్రామ మాజీ సర్పంచ్ మల్లికార్జున నాయక్ వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేసి వారికి మనోధైర్యాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు మాజీ ఎంపీటీసీ లేట్ల రాములు పాల్గొన్నారు.

జాతీయ జెండా ర్యాలీలో ఎమ్మెల్యే

నవతెలంగాణ-కొల్లాపూర్



స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కొల్లాపూర్ పురవీధులలో ఏషియన్ డైమండ్ స్కూల్ వారు సోమవారం నిర్వహించిన 500మీటర్ల జాతీయ జెండా ర్యాలీలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు మనం అనుభవిస్తున్న ఈ స్వాతంత్రం ఎందరో సమరయోధుల పోరాటం, మరెందరో అమరవీరుల త్యాగఫలమన్నారు. స్వాతంత్ర్య సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం పునరంకితం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ప్రజాప్రతినిధులు, ఏషియన్ డైమండ్ స్కూల్ ప్రిన్సిపల్ కేథరిన్ తెరిస్సా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వేడుకలు ఘనంగా నిర్వహించాలి : కలెక్టర్

నవతెలంగాణ-కందనూలు

77వ స్వాతంత్ర్య వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని నాగర్‌కర్నూలు కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో వేడుకల నిర్వహణను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం పెరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పతాకావిష్కరణకు ప్రభుత్వ విప్ అచ్చంపేట శాసన సభ్యులు గువ్వల బాలరాజు హాజరుకానున్నారని కలెక్టర్ తెలిపారు. జాతీయ పతాకావిష్కరణ, జాతీయ గీతాలాపన, గౌరవ వందనం అనంతరం జిల్లా లో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ముఖ్య అతిథి సందేశం ఉంటుందన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలపై శకటాల ప్రదర్శన, స్టాళ్ల ప్రదర్శన ఉంటుందన్నారు.




ఉదయం 10:45గంటలకు ఎస్పీ ఆగమనము, 10:50గంటలకు జిల్లా కలెక్టర్ ఆగమనము, 10:55గంటలకు ముఖ్య అతిథి ఆగమనము, ఉదయం 11గంటలకు పతాకావిష్కరణ, 11.05కు పోలీసు కవాతు గౌరవ వందనం స్వీకరణ, 11.15కు ప్రసంగం, 11.45 గంటలకు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాల ప్రదర్శన అనంతరం గంటలకు ఉద్యోగులు, ఇతరులకు ప్రశంసా పత్రాల పంపిణీ ఉంటుందని తెలిపారు. 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ఆవరణలో ఉదయం 9:30గంటలకు జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ జాతీయ పతాకావిష్కరణ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సమీకృత సముదాయంలోని అన్ని శాఖల జిల్లా అధికారులతో పాటు సిబ్బంది హాజరు కావాలని ఆదేశించారు. అనంతరం జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ముఖ్యఅతిథి ఆధ్వర్యంలో నిర్వహించే స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు జిల్లా అధికారులు సిబ్బంది అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. ప్రజలు, విద్యార్థులు, అధికారు లు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కలెక్టర్ కోరారు.

దరఖాస్తులను పరిష్కరించాలి : అదనపు కలెక్టర్

నవతెలంగాణ-కందనూలు

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. సోమవారం నాగర్‌కర్నూలు ఐడీఓసీ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సీతారామారావుతో కలిసి ఆయన జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదీదారుల నుండి 152వినతులు స్వీకరించారు. అందులో 120 దరఖాస్తులు ధరణివి కాగా, 32 దరఖాస్తులు విద్యా, పంచాయతీరాజ్, మున్సిపల్, మహిళా శిశు సంక్షేమ, బీసీ వెల్ఫేర్ తదితర శాఖలకు చెందిన దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వాటికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి సమస్యలు పరిష్కరించి సంబంధిత వెబ్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. తమ పరిధిలో లేని వాటిపై ఫిర్యాదీదారులకు తగు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ సీతారామారావు ఆర్డీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ ధరణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేలా సంబంధిత తహసీల్దార్లతో సమీక్షలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో 10 మండలాల్లో కొత్త తహసిల్దార్లు వచ్చారని ధరణి పెండింగ్ ఫిర్యాదులను పరిష్కరించేలా ఆర్డీవోలు ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ నర్సింగ్ రావు, ముఖ్య ప్రణాళిక అధికారి భూపాల్ రెడ్డి అధికారులు పాల్గొన్నారు.



దరఖాస్తులు అడ్డుకున్న వారిపై కఠిన చర్యలు : ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్



నవతెలంగాణ-కందనూలు

మద్యం దుకాణాల దరఖాస్తుల్లో ఎవరైనా సిండికేట్‌గా ఏర్పడినా, దరఖాస్తులను అడ్డుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ హెచ్. దత్తురాజ్‌గౌడ్ అన్నారు. 2023-25 సంవత్సరానికి నూతన మద్యం పాలసీ ద్వారా మద్యం దుకాణాలకు దరఖాస్తులను ఆహ్వానించగా విశేష స్పందన లభిస్తున్నదని ఆయన తెలిపారు. సోమవారం నాగర్‌కర్నూల్ ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో నిర్వహిస్తున్న టెండర్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. జిల్లాలో మద్యం షాపుల టెండర్ ప్రక్రియపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్ డిప్యూటీ కమిషనర్ పరిధిలోని మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల 4 జిల్లాల పరిధిలోని 230మద్యం దుకాణాలకు శనివారం నాటికి వరకు 1026 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈనెల 18 వరకు దరఖాస్తుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందని ఆయన చెప్పారు. గత మద్యం టెండర్లలో మహబూబ్‌నగర్ జిల్లాలో 90మద్యం దుకాణాలకు 1573 దరఖాస్తులు, నాగర్‌కర్నూల్ జిల్లాలో 67మద్యం దుకాణాలకు 1521 దరఖాస్తులు, గద్వాల జిల్లాలో 36మద్యం దుకాణాలకు 1041 దరఖాస్తులు, వనపర్తి జిల్లాలో 37మద్యం దుకాణాలకు 694 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈసారి రానున్న 2 సంవత్సరాల కాలంలో వివిధ హోదాలకు సంబంధించిన ఎన్నికలు ఉన్నందున జిల్లా వారీగా 30శాతం అదనంగా దరఖాస్తులు వస్తాయని అంచనా వేస్తున్నామని తెలిపారు. జీఎస్టీ నుంచి మద్యాన్ని మినహాయించడం వల్ల మద్యంపై జీఎస్టీ ఉండదని వ్యాపారులకు మద్యం వ్యాపారాలలో చాలా అనువైందన్నారు. అందుకే ప్రతి జిల్లాలోని రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు, రవాణా, వస్త్ర ఇతర రంగాల వ్యాపారస్తులు కూడా మద్యం టెండర్లలో భాగ్యస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లాలో ఏ మద్యం దుకాణానికైనా దరఖాస్తు చేసుకోవడానికి అన్ని కలెక్టర్ కార్యాలయాలతో పాటు హైదరాబాద్‌లోని ప్రొహిబిషన్, ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మద్యం టెండర్లలో ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే వారికి, సహకరించే అధికారులు సిబ్బందిపై గట్టి నిఘా పెట్టి అట్టివారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గౌడ, ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన మద్యం దుకాణాల దరఖాస్తుకు కుల ధ్రువీకరణ పత్రం, ఏజెన్సీ సర్టిఫికెట్ లేకపోతే సెల్ఫ్ అఫిడవిట్లను సమర్పించిన ఆమోదించాలని అధికారులను ఆదేశించారు. మద్యం దుకాణాల దరఖాస్తు చేయడం లో ఎటువంటి సమస్యలు ఉన్నా దరఖాస్తుదారులకు సమాచారం కావాలన్నా వెంటనే స్థానిక ఎక్సైజ్ శాఖ అధికారులను సంప్రదించాలని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 2523ను సంప్రదించాలని సూచించారు. 21 ఏండ్లు నిండిన వారు దుకాణాల ఏర్పాటు టెండర్లను వేయవచ్చన్నారు. మద్యం దుకాణాల టర్నోవర్ లిమిట్‌ను 10రెట్లకు పెంచామ ని, గతంలో 7 రెట్లు మాత్రమే ఉండేదని, ప్రివిలేజ్ ఫీ 10శాతానికి తగ్గించామన్నారు. ఈ నెల 18న సాయంత్రం 6గంటల వరకు దరఖాస్తులను స్వీకరణ ఉంటుందని, ఉదయం 10 నుంచి సాయం త్రం 5గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నా రు. దరఖాస్తుల స్వీకరణకు ఆయా జిల్లాల్లో ప్రత్యేకంగా కౌంటర్లను ఏర్పాటు చేశామన్నారు. మూడు స్లాబ్‌ల విధానం అమలవుతుందని, ఇందులో జనాభా ప్రాతిపదికన పట్టణ రూ.65లక్షలు, అర్బన్ రూ.55లక్షలు, రూరల్ రూ.50లక్షల రుసుం ఏడా దికి కేటాయించామన్నారు. ఈ నెల 21న జిల్లాల కలెక్టర్‌ల సమక్షంలో దుకాణాలకు ఎంపిక డ్రా పద్ధతిలో కేటాస్తామన్నారు. ఆయన వెంట జిల్లా ఎక్సైజ్ అధికారి షేక్ ఫయాజుద్దీన్, సహాయ ఎక్సైజ్ అధికారి సుధాకర్ ఎక్సైజ్ సీఐలు ఏడుకొండలు పరమేశ్వర్ గౌడ్ ఉన్నారు.

తృటిలో తప్పిన పెను ప్రమాదం

- విద్యార్థులు స్వల్ప గాయాలు



ఉప్పునుంతల : మండలం పరిధిలోని రాయిచెడు గ్రామంలో సోమవారం ఉదయం స్కూల్ పిల్లలతో వెళ్తున్న బస్ కల్వర్టు గుంతలోకి దూసుకెళ్లడంతో తృటిలో పెను ప్రమాదం తప్పింది. విద్యార్థులు అందరూ ఒక్కసారి గా భయభ్రాంతులకు గురయ్యారు. అచ్చంపేట పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న ఎమ్ఎస్ఎన్ ఎక్సలెంట్ గ్రామర్ హైస్కూల్‌కు చెందిన బస్ అయ్యవారిపల్లి, సింగారం గ్రామాలకు చెందిన విద్యార్థులను స్కూల్‌కు తీసుకెళ్తారు. అదే క్రమంలో రాయిచెడు గ్రామంలో బీటీ రోడ్డుపై నిర్మిస్తున్న కల్వర్టు మరమ్మత్తుల వద్ద ఎదురుగా బైక్ రావడంతో బస్ డ్రైవర్ కాస్త పక్కకు మలుపడంతో బస్ వెనుక టైర్ భాగం కల్వర్టు గోతిలో పడి శబ్దం రావడంతో పిల్లలు ఒక్కసారిగా ఉలిక్కి పడి భయ భ్రాంతులకు గురైనట్లు విద్యార్థులు తెలిపారు. ఆ సమయంలో రెండు గ్రామాలకు చెందిన 26మంది విద్యార్థులు బస్‌లో ఉన్నట్లు తెలిపారు. కొందరి విద్యార్థులకు సీట్లు గుద్దుకొని స్వల్పంగా గాయపడ్డట్లు తెలిపారు. రోడ్డు మార్చు 2022 సంవత్సరంలో పనులు చేసి ఇప్పటివరకు 29 నెలలు గడుస్తున్నా కల్వర్టు పనులు చెయ్యడంలో కాంట్రాక్టర్, ఏఈ సందీప్‌రెడ్డి నిర్లక్ష్యమే కారణమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కల్వర్టు పనులు మొదలు పెట్టి గోతులు తీసి కనీసం ప్రమాద హెచ్చరిక సూచిక బోర్డులు కూడా పెట్టకపో వడతో కొందరు ద్విచక్రవాహనదారులు ప్రమాదాల కు గురైతే రాయిచెడు గ్రామానికి కొందరు వ్యక్తులు ఏఈని ప్రశ్నిస్తే అప్పుడు వంతుకు గంతేసినట్లు ఇరువైపుల ఒకే బోర్డును ఏర్పాటు చేసి కేవలం ఫొటోకు మాత్రమే పోజు ఇచ్చి సూచిక బోర్డులు పెట్టిన చూడమని వాట్సాప్‌కు ఫోటోలు పెట్టి మమా అనిపించుకున్నాడని తెలిపారు. అనంతరం మరుస టిరోజు కల్వర్టు వద్దకు వచ్చి చేస్తే కేవలం ఒకే సైడ్ బోర్డు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అధికారికి ప్రజా వ్యవస్థపై ఎంత మమకారం ఉందో తెలుస్తుందన్నా రు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఇలాం టి నిర్లక్ష్యంగా వ్యవహరిచే అధికారులపై స్కూల్ యజమాన్యాలపై చర్యలు తీసుకోవాల విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

గుంతలో పడి బస్ వంగింది..



విద్యార్థులతో వెళుతున్న మా స్కూల్ బస్ కల్వర్టు గుంతలో పడి బస్సు వంగిపోయింది అందరం భయపడ్డాం కొందరి విద్యార్థులం సీట్లుపట్టున్నప్పుడు చేతులు అందులో పడి వడితిరిగి నొప్పిలేశాయి. వెంటనే బస్ దిగి భయంతో పరుగు లు తీశాం.

-సాయి కిరణ్ 4వ తరగతి విద్యార్థి

చికిత్స కోసం ముఖద్వారం వద్ద వృద్ధురాలి పడిగాపులు

- వంద పడకల ఆసుపత్రిలో రోగుల వ్యథలు
- తీరు మారని ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది
- స్పందించని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభు

నవతెలంగాణ-అచ్చంపేట రూరల్

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గం, అచ్చంపేట పట్టణంలో నూతనంగా నిర్మించిన 100పడకల ప్రభుత్వ ఆస్పత్రిలో సరియైన వైద్యం అందక ఒక వృద్ధురాలు ఆస్పత్రి ప్రధాన ముఖద్వారం వద్ద పడిగాపులు పడుతున్న ఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే నవతెలంగాణ రిపోర్టర్ ఆస్పత్రిని సందర్శించగా ఆసుపత్రి ముఖద్వారం వద్ద దాదాపు 80ఏళ్ల వృద్ధురాలు చేతికి కట్టుతో నలుగురు నడిచే దారిలో చెప్పుల వద్ద కటిక నేలపై దీనంగా పడుకొని ఉండడానికి గమనించి విషయం ఏమిటని ఆ వృద్ధురాలిని అడగగా చేతికి గాయమైందని, ఇక్కడికి చికిత్స కోసం రాగా కట్టు కట్టి రెండు రోజుల తర్వాత రమ్మని పంపించి వేశారని, కనీసం నాకు సూది మందు కూడా ఇవ్వలేదని, తాను రెండు అడుగులు కూడా నడవలేని పరిస్థితిలో ఉన్నానని, చాలా నీరసంగా ఉందని రొప్పుతూ దీనంగా సమాధానం ఇచ్చింది. ఇదే విషయాన్ని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభును అడుగుదామని వెళితే అక్కడి స్టాఫ్ నర్సులు సార్ ఇప్పుడే వెళ్లిపోయారని సమాధానం ఇచ్చారు. ఆస్పత్రి సూపరింటెండెంట్‌ను ఫోన్‌లో విషయం చెప్పి వివరణ కోరగానే సమాధానం చెప్పకుండా ఫోన్ కట్ చేశారు. తిరిగి ఎంత ప్రయత్నించిన ఫోను ఎత్తకుండా, వాట్సాప్‌లో అడిగిన వాటికి వివరణ ఇవ్వకుండా నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శించారు. అక్కడే ఉన్న ఇతర రోగులు మాట్లాడుతూ ముసలావిడ చాలా నీరసంగా ఉందని కదలలేని స్థితిలో ఉందని తనకు ఆస్పత్రిలో బెడ్ కేటాయించి వైద్యం అందించాల్సిన అవసరం ఉన్నా కూడా పట్టించుకోకుండా ఆమెను అలాగే వదిలేశారని ఆరోపించారు.





సూపరింటెండెంట్‌పై ఆరోపణలు నిత్య కృత్యం..

ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ ప్రభు స్థానికంగా ఉండడని, నాగర్‌కర్నూల్ నుంచి రోజు వచ్చి పోతుంటారని, ఇక్కడి సమస్యల పట్ల అంటి ముట్టనట్టు వ్యవహరిస్తూ ప్రైవేట్ ఆస్పత్రులలో అనస్తీసియ ఇవ్వడానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, సమయపాలన పాటించడనే పలు ఆరోపణలు వస్తున్నవి.

ప్రజల డిమాండ్..

ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని వంద పడకల ఆసుపత్రిని వైద్య విధాన పరిషత్ ద్వారా ఏర్పాటు చేసిన గాని సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ లక్ష్యం నీరు కారుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని వైద్యులు స్థానికంగా ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్యం చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

10వ వార్డులో జాతీయ జెండాలను పంపిణీ



నవతెలంగాణ-కొల్లాపూర్

ఇంటింటా జాతీయ జెండాను ఎగురవేద్దాము, స్వతంత్ర భారత కీర్తిని దశ దిశలను చాటుదాము 77వ స్వతంత్ర భారత వేడుకలను 10వ వార్డులో ఘనంగా నిర్వహించాలని వార్డు సభ్యులకు కౌన్సిలర్ షేక్ రహీం పాష తెలిపారు. ప్రతి ఒక్క కుటుంబ తమ కర్తవ్యంలో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండాను తమ ఇంటిపై ఆగస్టు 15న ఎగురవేయాలని తెలిపారు. కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో గల 10వ వార్డు కాలనీ వాసులకు ఇంటి ఇంటికి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. జాతీయ జెండా పంపిణీ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ యువ నాయకుడు షేక్ రహీం పాషతో పాటు మున్సిపాలిటీ సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నిర్మూలన సమావేశం



నవతెలంగాణ -బల్మూరు

జాతీయ కుష్టు నివారణ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో వైద్యాధికారి ప్రశాంతి జిల్లా కుష్టు వ్యాధి ప్రోగ్రాం అధికారి పరశురాం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి పరశురాం మాట్లాడుతూ మండలంలో ఆయా గ్రామాలలో పనిచేస్తున్న ఆశలు, ఏఎన్ఎంలు కుష్టు వాధిగ్రస్తులను గుర్తించాలని అన్నారు. కుష్టు వ్యాధి సామాన్యమైన వ్యాధి అని ఈ వ్యాధి మోక్షపారంపర్యం కాదు శాపం పాపం అసలే కాదని గ్రామస్తులకు వివరించాలన్నారు. కుష్టు వ్యాధి ఎవరికైనా రావచ్చని ఈ వ్యాధి మైక్రో బాక్టీరియా అనే సూక్ష్మ క్రిమి ద్వారా వస్తుందన్నారు. కుష్టు వ్యాధి ప్రారంభంలో ఎర్రని గోధుమరంగు ముదురు రంగు మచ్చలు ప్రారంభమవుతాయని, వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి పరీక్షలు చేసుకోవాలని గ్రామీణ ప్రజలకు సూచించాలని తెలిపారు. కుష్టు వ్యాధి గుర్తింపులో భాగంగా ఈనెల 16 నుంచి 31వ తేదీ వరకు ఆయా గ్రామాలలో ప్రత్యేక కార్యక్రమాల ద్వారా కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కుష్టు వ్యాధి పూర్తిగా నయమవుతుందని భయం అవసరం లేదని గ్రామీణ ప్రజలను చైతన్య పరచాలని ఈ సందర్భంగా సూచించారు.

నిరుద్యోగుల గురించి ప్రభుత్వాలు ఆలోచించాలి

నవతెలంగాణ-కందనూలు

నిరుద్యోగులు, నిరుద్యోగుల, ప్రయివేటు విద్యాసంస్థల సిబ్బంది గురించి ప్రభుత్వాలు ఆలోచించాలని సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఫిజిక్స్ అరుణ్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీలలో ఉన్నత చదువులు చదివి, చాలీచాలని జీతాలతో పని చేస్తూ, ఉద్యోగ, ఆరోగ్య భద్రత లేక కుటుంబ సమస్యలతో వరుస నోటిఫికేషన్‌లతో మానసికంగా, ఆర్థికంగా ఆందోళన చెందుతున్న లక్షలాది మంది నిరుద్యోగుల, ప్రయివేటు విద్యాసంస్థల సిబ్బంది పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఓటు బ్యాంకు రాజకీయాలకతీతంగా కొన్ని పథకాలను ప్రవేశపెట్టాలని, ఆర్థిక సాయం చేయాలన్నారు. గురుకుల, గ్రూప్స్, లెక్చరర్స్ తదితర నోటిఫికేషన్‌లకు ప్రిపేర్ అవుతూ ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న లక్షల మంది అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ, ప్రయివేటు ఉపాధ్యాయ కులంగా పరిగణించి వారి కుటుంబాల గురించి మానవతా దృక్పథంతో ఆలోచించి కొన్ని పథకాలను ప్రవేశపెట్టాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కత్తి వెంకటస్వామి, అధ్యక్షుడు రామకృష్ణయ్య సదానందం, నిరంజన్, వేణు, రవి పాల్గొన్నారు.

వార్డులలో పర్యటించిన మున్సిపల్ చైర్మన్



నవతెలంగాణ-కొల్లాపూర్

కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని 9,18,20వార్డులలో సోమవారం మున్సిపల్ చైర్మన్ రఘుప్రోలు విజయలక్ష్మి చంద్రశేఖర చారి పర్యటించి నూతన సైడ్ డ్రైనేజ్ పనులను భూమిపూజ చేశారు. సైడ్ కాలువల నిర్మాణ పనులను సాధ్యం అయినంత త్వరగా పూర్తి చేయాలని, నాణ్యతతో చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అనంతరం చైర్మన్ 20వ వార్డులో పాత పోస్ట్ ఆఫీస్ ఎదురుగా పూల కృష్ణవేణి ఇంటి పక్కన కల్వర్టు పనులను పరిశీలించారు. చైర్మన్‌తో పాటు ఏఈ విద్యాసాగర్ రెడ్డి, కౌన్సిలర్ అలివేలు వాసు, నయీమ్, బీఆర్ఎస్ నాయకులు వెంకట్రాములు, కయీమ్, కలీమ్, నసీర్, కరీమ్, శివ, ప్రజలు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

ఉచ్చితంగా టై, బెల్టుల పంపిణి



వంగూరు : మండలంలోని గాదరా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉప సర్పంచ్ చింతకుంట్ల సైదులు తన సొంత డబ్బులతో 60మంది విద్యార్థులకు ఉచితంగా టై, బెల్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తను చదువుకున్న పాఠశాలకు సేవ చేయడం చాలా ఆనందగా ఉందన్నారు. విద్యార్థులకు సేవచేయడంలో ఎప్పటికీ ముందు వరుసలో ఉంటానని తెలిపారు. విద్యార్థులు మంచిగా చదువుకొని పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తేవాలని అయన కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు లు చెన్నకేశవులు నరసింహ, పాఠశాల చైర్మన్ మహేష్ గౌడ్, ఉపాధ్యాయులు అనిల్, సంగీత, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

నవోదయ విద్యార్థుల హర్ ఘర్ తిరంగా ర్యాలీ

బిజినేపల్లి : మండల పరిధిలోని వట్టెం నవోదయ విద్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని వట్టెం జవహర్ నవోదయ విద్యాలయ విద్యార్థులు సోమవారం జాతీయ జెండాలను చేతబూని, భారత మాతాకి జై నినాదాలతో వెంకటాద్రి రిజర్వాయర్ నిర్వాసితుల నివాస ప్రాంతాలైన వెంకటాద్రి నగర్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ శ్రీ భాస్కర్ కుమార్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ప్రతి ఒక్కరిలో జాతీయతా భావం పెంపొందించేందుకు ప్రతి ఇంటి మీద జాతీయ జెండా రెపెరెపలాడెల విద్యార్థులు నినదించారు. ఇట్టి కార్యక్రమానికి అందరూ పాల్గొనాలని సూచించారు.

నవతెలంగాణ
నారాయణపేట
గద్వాల
4
మంగళవారం 15 ఆగస్టు 2023



స్వాతంత్య్ర వేడుకలకు ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్



నారాయణపటటౌన్ : మంగళవారం నిర్వహించనున్న స్వాతంత్ర్య వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు.సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లు తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఉదయం10:30 కు ఎస్పీ పరెడ్ గ్రౌండ్స్ లో జరిగే వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళా చైర్పర్సన్ వాకిటి సునితా లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. ప్రతి ఒక్కరూ హాజరు కావాలని కోరారు. హరితహారం కార్యక్రమం టార్గెట్ ప్రకారం రెండు రోజులలో పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి సోమవారం ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు రెవెన్యూ కలెక్టర్ అశోక్ కుమార్, ఏఓ నర్సింగరావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి



ఊట్కూర్ : త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ స్టేషన్‌లలో తాగునీటి సౌకర్యం ఫర్నిచర్ ఏర్పాట్లు పూర్తి చేయాలని నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ మాయాంక్ మిత్తల్ అధికారులను ఆదేశించారు. సోమవారం మండలంలోని కొత్తపల్లి, పెద్ద పొర్ల తదితర గ్రామాల్లోని ఒకటి నుంచి 20 పోలింగ్ కేంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తిరుపతయ్య ఎంపీడీవో కాళప్ప ఎంఈఓ వెంకటయ్య ఎంపీ ఓ వెంకటేశ్వర్ రెడ్డి వివిధ గ్రామాల బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

ధన్వాడ : ఆగస్టు 14 నారాయణపేట జిల్లా ధన్వాడ మండలంలోని గోటూరు గ్రామానికి చెందిన చిన్నమ్మ వివాహిత మహిళ తన భర్త రఘు కు సంబంధించిన భూమి సర్వే నంబరు 1436 గల భూమిని ఇతరులకు చేశారని తహసీల్దార్ సింధుజకు సోమవారం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరుల సమావేశంలో బాధితురాలు చెన్నమ్మ , సీపీఐ నారాయణపేట జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్ మాట్లాడుతూ చిన్నమ్మ భర్త రఘుకు సంబంధించిన భూమిని లోగోట్టుగా చెన్నమ్మకు తెలియకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బాధితురాలు చెన్నమ్మకు న్యాయం జరిగే వరకు సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన , ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బాధితురాలు చెన్నమ్మ , తల్లి వెంకటేశ్వరమ్మ తండ్రి పాల్గొన్నారు.

మొక్కలు నాటిన మండల ప్రత్యేకాధికారి ..



ఉండవల్లి : ఆజాదిక అమృత మహోత్సవంలో నా మట్టి.. నా దేశం అనే కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి డీఆర్‌డీఓ పీడీ నాగేంద్రం ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు.. ప్రతి గ్రామానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్సవాల్లో భాగంగా మొక్కలు నాటే కార్యక్ర మానికి శ్రీకారం చుట్టినట్లు అధికారులు వెల్లడించారు. మనపాడు మండల పరిషత్ కార్యాలయం ఎదుట మొక్కలు నాటి స్వాతంత్రోత్సవంలో పాల్పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణారావు, ఏపీవో నాయక్, ఉపాధి సిబ్బంది , పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధిపై నివేదిక ఇవ్వండి

- నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు



ధరూర్ : మండలంలోని ధరూర్ గ్రామ పంచాయతీ అభివృద్ధి పై సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం నివేదిక ఇవ్వాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి మండల నాయకులు సోమవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి రెడ్డికి వినతిపత్రం అందజేశారు. సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం. గ్రామపంచాయతీలో జరిగిన అభివృద్ధి చేసిన పనులు వివరాలను 2014 నుంచి 2023 వరకు జరిగిన సీసీ రోడ్ల నిర్మాణం, మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు, వివిధ అభివృద్ధి నిధులు, తదితర ఖర్చుల లెక్కలకు సంబంధించి సమాచారం ఇవ్వాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి మండల నాయకులు అడవి ఆంజనేయులు, జగదీష్, మల్దకల్, ఆంజనేయులు, దరెప్ప తదితరులు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధరల చట్టం చేయాలి

- ప్రగతిశీల రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి



ధన్వాడ : మండలంలోని పాతపల్లి గ్రామంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రైతుల డిమాండ్ల సాధన కోసం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకులు వై రాజు, జిల్లా సహాయ కార్యదర్శి, సర్పంచ్ జీ. కృష్ణయ్య, రైతు సంఘం మండల నాయకులు తేరప్ప, మాట్లాడుతూ మోడీ దేశ ప్రజలకు రైతులకు డిమాండ్లు నెరవేరుస్తామని హామీ ఇచ్చి ఏడాది గడుస్తున్న అమలు చేయడంలేదన్నారు. స్వామినాథన్ సిఫారసుల ఆధారంగా రైతులకు గిట్టుబాటు ధరలకే మద్దతు ధర చట్టం చేయాలని, విద్యుత్ సవరణ బిల్లు తదితర సమస్యల సాధన కోసం దేశవ్యాప్తంగా రైతులు ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఉండే సంపదను వ్యవసా యదారుల శ్రమను కార్పొరేట్ కంపెనీలకు దేశ స్వాతంత్రాన్ని సార్వభౌమా బహుమత్వాన్ని సామ్రాజ్యవాద శక్తులకు దారా దత్తం చేశారన్నారు. రాజ్యాంగాన్ని కాపాడే ందుకు రైతాంగం, ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ బైక్ ర్యాలీలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎం కె నరసింహ ,వై నరసింహ, గోవర్ధన్ , రైతులు చిన్న ఎంకప్ప , రాములు గౌడ్ , గుడ్ల బాలప్ప సౌటా తిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా బాంబుస్క్వాడ్ తనిఖీలు

నారాయణపేటటౌన్ : ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు..స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని పలు ముఖ్య కూడళ్లలో బాంబ్ నిర్వీర్య పోలీస్ బృందం,పోలీసు జాగిలాలతో జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్,, కలెక్టర్ కార్యాలయ ఆవరణలో, జిల్లా కోర్టు, వీఐపీ గెస్ట్ హౌస్, జనసామర్థ్యం గల ప్రదేశాలలో బస్టాండ్, బారంబావి, ఆర్డీవో కార్యాలయ ఆవరణలో, ప్రధాన చౌరస్తాలో తనిఖీ నిర్వహించారు.జిల్లాలో ఎక్కడైనా అనుమానాస్పద వస్తు వులు, బ్యాగులు,సంచులు, వాహనాలు ఏమైనా ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ పేర్కొన్నారు.



సత్వరమే ఫిర్యాదులను పరిష్కరించాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజల నుంచి వచ్చిన పిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. సోమవారం ఐ డీ ఓ సీ సమావేశం హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల ద్వారా 80 ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమతమ సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో ఆసరా పెన్షన్ కు సంబంధించి 6 దరఖాస్తులు , భూ సమస్యలు, తదితర సమస్యలకు సంబంధించి 74 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు వారి పరిధిలోని దరఖాస్తులు వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి వస్తున్న ప్రతిఒక్కరి దరఖాస్తుపై సంబంధిత శాఖల అధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ 77వ స్వతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం ఉదయం 10:30 గంటలకు నూతన కలెక్టర్ కార్యాలయంలో పతాకావిష్కరణ ఉంటుందని, అనంతరం 11:00 గంటలకు టీ.పద్మారావు , డిప్యూటీ స్పీకర్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరుగు జెండా విష్కరణ, పోలీస్ వందన స్వీకరణ కార్యక్రమం లో పాల్గొం టారని తెలిపారు. నూతన కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జరుగు జెండావిష్కరణ కార్యక్రమానికి ప్రతి జిల్లా అధికారి , సిబ్బంది పాల్గొనాలని కోరారు. వివిధ ప్రభుత్వ శాఖలు పరేడ్ గ్రౌండ్‌లో స్టాళ్లను , తాగునీరు , వైద్య సదుపాయం ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అపూర్వ చౌహాన్ , అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చీర్ల శ్రీనివాసులు, ఆర్‌డీ ఓ చంద్రకళ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



సివిల్ ఫిర్యాదులను కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలి : ఎస్పీ



నారాయణపేటటౌన్ : ప్రజావాణి ఫిర్యాదులను సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు స్వీకరించారు. ఏడు ఫిర్యాదులు వచ్చినట్లు ఎస్పీ తెలిపారు. బాధితుల నుంచి స్వీకరించిన ఫిర్యాదులను చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సీఐ, ఎస్సై లకు సూచించారు. భూములకు సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదుదారులకు సూచించారు. బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు సూచించారు. ఫ్యామిలీ గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు ఉంటే శనివారం సర్కిల్ ఆఫీస్ కౌన్సిలింగ్ సెంటర్లలో కౌన్సిలింగ్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని అన్నారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని, ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర సమయంలో డయల్ 100 లేదా1930కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు.

సాయుధ పోలీస్ బలగాల కవాతు పరిశీలన

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో ఘనంగా ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్ లోసాయుధ పోలీస్ బలగాలు నిర్వహించే కవాతు ప్రదర్శన ప్రాక్టీస్‌ను ఎస్పీ ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భద్రతాపరమైన సూచనలు చేశారు. స్వతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, ముందస్తు భద్రత చర్యలు తీసుకోవాలని అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు, డీఎస్పీ సత్యనారాయణ, ఆర్ఐ శేఖర్ బాబు, ఎస్సై సీఐ శ్రీకాంత్ రెడ్డిలను ఆదేశించారు.

సీఎం సహాయనిధి చెక్కులందజేత



జోగులాంబ గద్వాల : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం గద్వాల టౌన్‌లోని వివిధ వార్డ్‌లకు సంబంధించిన లబ్ధిదా రులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేటీదొడ్డి మండల పరిధిలోని ఇర్కిచేడు గ్రామానికి చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగకరమైందన్నారు. కరోనా కష్ట సమయంలో సైతం పేదలకు అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని పేర్కొన్నారు. ఆరోగ్య పరిస్థితి బాలేక ఆసుపత్రిలో ఖర్చు పెట్టిన వాటికి సంబంధించిన బిల్లులను సీఎం సహాయనిధికి పంపితే సీఎం సహాయ నిధి కింద నమోదు చేసుకున్న లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్. కేశవ్, ఎంపీపీ ప్రతాప్ గౌడ్ , జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్ కృష్ణ , వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ భగవంతు, బీఆర్ఎస్ నాయకులు చక్రధర్ రావు, శ్రీధర్, ధర్మ నాయుడు సీతారాములు, వెంకటేశ్వర్ రెడ్డి, మోబిన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జీపీ భవన నిర్మాణాలను పూర్తి చేయాలి : ఎమ్మెల్యే



క్రిష్ణ : మండలంలోని అన్ని గ్రామంలో నూతన పంచాయతీల భవనలను వెంటనే పూర్తి చేయాలని స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సర్పంచులకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలో ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పూర్ణిమ పాటిల్ అధ్యక్షత జరిగిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై సమావేశాన్ని ప్రారంభించారు. మొదటిగా పలు శాఖల అధికారులు తమ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సభలో చదివి వినిపించారు. అంగన్వాడీ సూపర్‌వైజర్ మాట్లాడుతూ గురజాలలో అంగన్‌వాడీ కేంద్రం లేక పాఠశాల నడుపు తున్నామని పాఠశాల పెక్కులు ఊడుతుండడంతో పిల్లలకు అపాయకరంగా ఉందని అంగన్వాడీ సెంటర్‌ను వేరేచోటుకు మార్చేవిధంగా ఉన్నతాధికారులు సహకరించాలని ఎమ్మెల్యేను కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకంలో 256 పనులను ప్రతి గ్రామపంచాయతీ సర్పంచులు అధికారులు సద్వినియోగం చేసుకొని గ్రామాలను అభివృద్ధి చేయాలని సూచించారు. అలానే నదీ పరివాహక ప్రాంతాలైన తంగడిగి, కృష్ణా , ముడుమాల్ , గుడెబల్లూర్ గ్రామాల్లో నది ప్రాంతాల్లో మొక్కలను నాటి పచ్చదనంగా తీర్చిదిద్దాలని సూచించారు, సర్పం చులు తమ పరిధిలోని ఆయా గ్రామాలకు నూత నంగా మంజూరైన పంచాయతీ భవనాలను వెంటనే పూర్తి చేసుకుని పేరు తెచ్చుకో వాలని సూచించారు. పలు గ్రామంలో అసంపూర్తిగా ఉన్న మిషన్ భగీరథ పనులను పూర్తి చేసి ఇంటింటికీ నీరందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు , అంజనమ్మ పాటిల్, ఎంపీడీవో శ్రీనివాసులు, తహసీల్దార్ దయాకర్ రెడ్డి, ఈశ్వర గౌడ, సావిత్రి నాగప్ప, రాధామహదేవ్, అబ్దుల్‌ఖాదర్,రామకృష్ణా, రేణుకమోనేష్ పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మోసటి జ్యోతి రాజు



నారాయణపేటటౌన్ : వ్యవసాయ మార్కెట్ యార్డుకు వచ్చే రైతులకు అధికారుల నుంచి మొదలుకొని, దడవాయిలు హమాలీలు, చాటా కూలీలు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తమతమ పరిధిలో సేవలు అందించాలని నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మోసటి జ్యోతి రాజు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరితంతంతంతంతంతంతంతంచుకొని సోమవారంమార్కెట్ యార్డు ఆవరణలో దడవాయిలు, హమాలీలు, చాటా కూ లీలకు కొత్త దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ రైతు బంధు పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. ఏదైనా అనుకోని సంఘ టన జరిగి రైతు మరణిస్తే బాధిత కుటుంబానికి రూ.5 లక్షల రైతుబీమా అందజేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కొనసా గుతున్న ఈ పథకాలు దేశంలోని మరే ఇతర రాష్ట్రా లలో ఏ ముఖ్యమంత్రి కూడా అమలు చేయడం లేదన్నారు. నారాయణపేట నియో జకవర్గంలోనూ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి ఎప్పుడు రైతులు సంతోషంగా ఉండాలని కోరు కుం టారని అన్నారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకే నారాయణపేట మార్కెట్ యా ర్డులో పనిచేస్తున్న దడవా యిలు, హమా లీలు , చాట కూలీలకు కొత్త దుస్తు లను పంపిణీ చేస్తు న్నామని తెలిపారు. యా ర్డులో ప్రతీ రెండేళ్ల కో సారి కొత్త దుస్తులను పంపిణీ చేయ డం జరుగు తుందన్నారు. కొత్త దుస్తులను తీసుకున్న వారందరూ ధరించి నేటి పంద్రాగస్టు వేడుకకు యార్డుకు రావాలని కోరారు. ఈ కార్యక్ర మంలో జెడ్పీటీసీ అంజలి రాములు, సింగిల్ విండో అధ్యక్షుడు నరసింహారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీకాంత్, డైరెక్టర్లు బాల్‌రెడ్డి, కాకర్ల నారా యణ మ్మ, మాణి క్యప్ప, మల్లేష్, హనుమంత్ రెడ్డి, కొండా రెడ్డి, హను మాన్ ధారక్, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ కన్న జగదీష్, మార్కెట్ కమిటీ కార్యదర్శి భారతి, సూప ర్ వైజర్లు లక్ష్మణ్, లింగరాజ్, ము న్సిపల్ చైర్ పర్సన్ ,మార్కెట్ యార్డ్ వ్యాపార సంఘంసభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

ఊట్కూర్ : మండలంలోని చిన్న పొర్ల గ్రామంలోని ఎంబీబీఎస్ తెలుగు మీడియం పాఠశాల విద్యార్థులకు సోమవారం సర్పంచ్ మాలిపటేల్ రవీందర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీష్ దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆన ంద్, పృథ్వీరాజ్,గీత ,అనురాధ , బాలమణి తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.





కార్మికుల అక్రమ తొలగింపులు ఆపాలి : సీఐటీయూ

నారాయణపేటటౌన్ :మధ్యాహ్న భోజన కార్మికుల అక్రమ తొలగింపులు ఆపాలని కోరుతూ సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయ సూపరింటెండెంట్ నరసింహారెడ్డికి వివిధ డిమాండ్లతో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ మాట్లాడుతూ ఈ మధ్యాహ్న భోజన కార్మికులను హెడ్మాస్టర్లు, స్కూల్ చైర్మన్లు, సర్పంచులు ఆయాగ్రామాల్లో ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. గుండుమల్ మండలంలోని భలబద్రయపల్లి, భక్తిమాల గ్రామాలలో మధ్యాహ్న భోజన కార్మికులను వండకుండా రెండు వారాల నుంచి ఇబ్బంది పెడుతున్నారని, ఈ కార్మికులు మధ్యాహ్న భోజనం మొదలైనటువంటివి ఇది వరకు అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్నారన్నారు. ఇప్పుడు గౌరవితనం ప్రభుత్వం మూడు వేలకు పెంచిందని వారిని తొలగించి వేరే వారిని పెడతామని చెప్పడం సరైంది కాదన్నారు. పాత వారిని తొలగించినట్లయితే జిల్లాలో ఉన్నటువంటి మధ్యాహ్న భోజన కార్మికులతో సీఐటీయూ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు వెంకట్ , కోస్గి మండల మధ్యాహ్న భోజన కార్మికులు వెంకటమ్మ, అంజిలమ్మ, సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ చిత్ర ప్రదర్శన ..
థియేటర్ల వద్ద పోలీసు బంధవస్తు : ఎస్పీ



నారాయణపేటటౌన్ : భారత స్వతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాల్లో భాగంగా 14 నుంచి 24 వ తేదీ వరకు జిల్లాలోని సినిమా థియేటర్లలో జాతిపిత మహాత్మా గాంధీ చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శిస్తున్న సందర్భంగా పాఠశాలల విద్యార్థులకు దేశ స్వతంత్ర్యం కోసం ఎంతో పోరాడిన మహాత్మా గాంధీ జీవిత చరిత్రను తెలియజేసే విధంగా గాంధీ చిత్రాన్ని సినిమా థియేటర్లలో ప్రదర్శిస్తున్న సందర్భంగా థియేటర్ల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగు జాగ్ర త్తలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. సినిమా థియేటర్ల వద్ద మహిళా పోలీసులతో కూడా బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యార్థులు స్కూల్స్ నుంచి థియేటర్‌కు వచ్చి మళ్లీ స్కూల్స్‌కు వెళ్లేవరకు బందోబస్తు నిర్వహించాలని సూచించారు.

స్వాతంత్ర్య వేడుకలకు ముస్తాబు



ఊట్కూర్ : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని 23 గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయుల బృందం ఆధ్వర్యంలో ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

జాతీయజెండాల పంపిణీ



క్రిష్ణ: ఆజాదికా అమృత్ మహోత్సవం ముగింపులో భాగంగా ఇంటింటికీ జాతీయ జెండాలను సోమవారం గ్రామపంచాయతీ నుంచి పంపిణీ చేశారు. మండలంలోని ఖాన్ దొడ్డి గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పంచాయతీ కార్మికులు ఇంటింటికీ జాతీయ జెండాలను అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జయలక్ష్మి తిప్పయ మాట్లాడుతూ జాతీయ జెండాను గౌరవంగా ఇంటి పైన ఎగరవేయలని తెలిపారు.

స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా జరుపుకోవాలి : ఎంపీపీ

గట్టు : మండలం కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలోని మంగళవారం ఉదయం 9 గంటలకు స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద జాతీయ జెండావిష్కరణ నిర్వహిం చనున్నట్లు ఎంపీపీ విజయకుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండ లంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు , ఎంపీటీసీలు, సింగల్ విండో డైరెక్టర్లు, సింగల్ విండో చైర్మన్ , బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు.